
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి
వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 60 ది.8-5-2024 విజయవాడ బుధవారం పేజీలు : 8 వెల : రూ.3/-


## హైకోర్టుకు మే 13న సెలవు..

**అమరావతి,మే 7 (వార్తాప్రభ) :** భారత సాధారణ ఎన్నికలు-2024 ను పురస్కరించుకుని ఈనెల 13న హైకోర్టు నకు ప్రభుత్వ సెలవుగా ఉత్తర్వులు జారీ చేశామని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై. లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ-2024 ఎన్నికలు సందర్భంగా రాష్ట్ర హైకోర్టు మరియు హైకోర్టు పరిపాలనా పరిధిలో పనిచేస్తున్న కార్యాలయాల అధికారులకు, సిబ్బందికి సెలవుగా ప్రకటిస్తున్నామన్నారు. హైకోర్టు పాలనా పరిధిలో ఏపి స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఆంధ్ర ప్రదేశ్ జ్యూడిషియల్ అకాడమీ, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ, హైకోర్టు మీడియేషన్ మరియు ఆర్బిట్రేషన్ సెంటర్లకు ఈ నెల 13వ తేదీ (సోమవారం) సెలవు దినంగా ప్రకటించినట్లు లక్ష్మణరావు తెలిపారు.

# ఎన్నికల వేళ రేవంత్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

- రైతు భరోసా డబ్బుల చెల్లింపులపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు
- మే 13న పోలింగ్ ముగిసిన తర్వాతే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని సీఈసీ ఆదేశం
- సీఎం రేవంత్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే కారణంతో ఎన్నికల సంఘం తాజా నిర్ణయం




**హైదరాబాద్,మే 7 (వార్తాప్రభ) :** లోక్‌సభ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రైతు భరోసా (రైతు బంధు) డబ్బుల చెల్లింపులపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఆంక్షలు విధించింది. మే 13వ తేదీన పోలింగ్ ముగిసిన తర్వాతే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని సీఈసీ ఆదేశించింది. ఈ నెల 9వ తేదీలోగా రైతుభరోసా నిధులు జమ చేస్తామని పలు సభల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించడాన్ని కోడ్ ఉల్లంఘన కింద భావించిన ఎన్నికల సంఘం ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇదిలాఉంటే.. పంట పెట్టుబడి కింద అన్నదాతలకు అందించే రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు వ్యవసాయ శాఖ సిద్ధమైంది. ఇప్పటివరకు ఐదు ఎకరాలలోపు ఉన్న వారికి నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.. ఐదు ఎకరాలకు పైబడిన రైతులకు నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా సుమారు రూ. 2వేల కోట్ల నిధులను విడుదల చేసింది. అయితే, సీఎం రేవంత్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే కారణంతో తాజాగా సీఈసీ ఆంక్షలు విధించింది. ఎన్నికలు ముగిసిన తర్వాతే రైతులకు నగదు అందజేయాలని ఆదేశించింది.

# మీ బిడ్డకు ఓటేస్తే పథకాల కొనసాగింపు... చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు: సీఎం జగన్

- తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో వైసీపీ సభ
- ఈసారి ఎన్నికలు ఇంటింటి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలన్న సీఎం జగన్
- చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చే స్కీమ్ ఒక్కటైనా ఉందా అంటూ విమర్శలు
- చంద్రబాబు గత చరిత్రను ఓసారి చూడాలని ఓటర్లకు పిలుపు

**తూర్పు గోదావరి జిల్లా,మే 7 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ జంక్షన్ లో ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ మాజీ సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనను గద్దె దింపేందుకు చంద్రబాబు ఢిల్లీ పెద్దలతో కలిసి చేస్తున్న కుట్రను ప్రజలు గమనించాలని అన్నారు. ఈసారి ఎన్నికలు ఇంటింటి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అని, జగన్ కు ఓటు వేస్తే పథకాల కొనసాగింపు, చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు అని స్పష్టం చేశారు. చంద్రబాబుకు ఓటు వేస్తే మళ్లీ మోసపోవడమే తప్ప జరిగేదేమీ ఉండదని, చంద్రబాబు గత చరిత్రను చూస్తే ఇది స్పష్టంగా తెలుస్తుందని సీఎం జగన్ పేర్కొన్నారు. మూడు సార్లు సీఎంను అంటాడు, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానంటాడు... మరి చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా? అని ప్రశ్నించారు. తాము ఈ ఐదేళ్ల కాలంలో అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, నాడు-నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చడం, పాఠశాలల్లో గోరుముద్ద, పిల్లలకు ట్యాబ్ లు, బైలింగ్వువల్ టెక్స్ట్ బుక్ లు, విద్యాకానుక, అవ్వాతాతలకు రూ.3 వేల పెన్షన్, 31 లక్షల ఇళ్ల స్థలాలు, ఆసరా, చేయూత, కాపునేస్తం, సున్నావడ్డీ, ఉచిత పంటల బీమా, రైతన్నకు పెట్టుబడి సాయం, పగటిపూట ఉచితంగా 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఆర్బీకే వ్యవస్థలు, ఆటోలు, ట్యాక్సీలు నడుపుకునే వారికి వాహన మిత్ర సాయం, మత్స్యకార భరోసా, నేతన్న నేస్తం, చేదోడు వాదోడు పథకం, న్యాయవాదుల కోసం లా నేస్తం, రూ.25 లక్షల వరకు పెంపుతో ఆరోగ్య శ్రీ, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్, 60-70 ఇళ్లకు ఓ వాలంటీరు, గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ, ఇంటి వద్దకే రేషన్ బియ్యం... ఈ పథకాలన్నీ మేం అమలు చేస్తున్నాం అని సగర్వంగా చెప్పుకోగలమని సీఎం జగన్ వివరించారు. సైకిల్ కు



బాగా తుప్పు పట్టిపోయిందని, అందుకే ఢిల్లీ నుంచి మెకానిక్ లను పిలిపించుకుంటున్నారని జగన్ ఎద్దేవా చేశారు. పూర్తిగా డ్యామేజి అయిన సైకిల్ ను తాము బాగు చేయలేమని ఢిల్లీ మెకానిక్ లు తేల్చి చెబితే, పిచ్చిచూపులు చూస్తున్న చంద్రబాబు బెల్ కొట్టడం మొదలుపెట్టాడని వ్యంగ్యం ప్రదర్శించారు. ఆ బెల్ పేరే మేనిఫెస్టో అని అన్నారు. అధికారంలోకి వచ్చేందుకు అబద్ధాలు చెప్పడం చంద్రబాబుకు అలవాటేనని, అందుకు నిదర్శనం 2014 నాటి టీడీపీ మేనిఫెస్టోయేనని పేర్కొన్నారు. ఎన్నికల ముందు అవ్వాతాతలకు పెన్షన్ రాకుండా చేస్తున్న చంద్రబాబు ఢిల్లీ వాళ్లతో కలిసి ఇప్పుడు బటన్ లు నొక్కిన సొమ్ము కూడా రాకుండా అడ్డుకుంటున్నాడని సీఎం జగన్ మండిపడ్డారు. తానేమీ ఎన్నికలు వస్తున్నాయని ఇప్పటికిప్పుడు బటన్ నొక్కలేదని, గత ఐదేళ్లుగా బటన్లు నొక్కుతూనే ఉన్నానని వెల్లడించారు. అందుకే చంద్రబాబు కుట్రలకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

# పుంగనూరులో ప్రజాగళం సభ

- పెద్దిరెడ్డికి సరైన మొగుడు చల్లా బాబు అంటూ చంద్రబాబు ప్రసంగం
- మేమందరం నీకు బానిసలం అనుకుంటున్నావా పెద్దిరెడ్డీ అంటూ ఫైర్
- వైసీపీ అవినీతికి ఆద్యుడు ఇతడే అంటూ తీవ్ర విమర్శలు
- పెద్దిరెడ్డి రాజకీయ ఆధిపత్యానికి కిరణ్ కుమార్ రెడ్డి గండికొడతారని స్పష్టీకరణ

**చిత్తూరు జిల్లా,మే 7 (వార్తాప్రభ) :** చిత్తూరు జిల్లా పుంగనూరులో ఈ సాయంత్రం నిర్వహించిన ప్రజాగళం సభకు టీడీపీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. జన ప్రభంజనంతో పుంగనూరు దద్దరిల్లిందని, ప్రజలకు ఈ రోజే స్వాతంత్ర్యం వచ్చిందని, రేపటి నుంచి అన్నీ మంచిరోజులేనని అన్నారు. గెలిచేది మనమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేసే సరైన మొగుడు మన చల్లా బాబు అంటూ వ్యాఖ్యానించారు. చల్లా బాబు ఓ బుల్లెట్ అని, దూసుకెళతాడని అన్నారు. రామచంద్రారెడ్డీ మిడిసిపడుతున్నావు... కిరణ్ కుమార్ రెడ్డికి నీకు పోలిక ఉందా? అని ప్రశ్నించారు. నల్లారి కుటుంబం ఒక రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబం... ఆయన తండ్రి రాజకీయ నాయకుడు, ఆయన రాజకీయ నాయకుడు. ఈ జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ఉంటే, ఒకటి నేను, రెండు కిరణ్ కుమార్ రెడ్డి అని చంద్రబాబు వివరించారు. "పాపాల పెద్దిరెడ్డీ... నువ్వు ఎమ్మెల్యేవి, మంత్రివి, నీ కొడుకు ఎంపీ, నీ తమ్ముడు తంబళ్లపల్లె ఎమ్మెల్యే. మేమందరం నీకు బానిసలం అనుకుంటున్నావా పెద్దిరెడ్డీ? బాగా కొవ్వెక్కిపోయింది. పొగరుబోతు ఆంబోతుగా తయారయ్యాడు. ప్రజలే కొమ్ములు విరగ్గొట్టాలి. వీళ్ల రాజకీయ ఆధిపత్యానికి గండికొట్టడానికి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చారు. కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలవడం ఖాయం. మళ్లీ నరేంద్ర మోదీనే ప్రధాని అవుతున్నారు. పాపాల పెద్దిరెడ్డీ ఇక నీకు నిద్రే ఉండదు. నిన్న మోదీ కూడా అన్నారు... ఎన్డీయే అంటే అభివృద్ధి అని వైసీపీ అంటే అవినీతి అని అన్నాడు. వైసీపీ అవినీతికి ఆద్యుడు ఇక్కడే ఉన్నాడు... ఇంకెవరు పాపాల పెద్దిరెడ్డే! బానిసలుగా బతకడం కంటే తిరుగుబాటు చేసి ఇలాంటివాళ్లను భూస్థాపితం చేస్తేనే ప్రజలకు అభివృద్ధి ఉంటుంది. ఈయనొక మంత్రి... దోపిడీ కోసమా ఈ మంత్రి? శివశక్తి డెయిరీకి పోటీగా ఇతర డెయిరీలు రానిస్తున్నారా? ఇదేమైనా ఆయన అబ్బ సొత్తా? మామిడికాయల్లోనూ కమీషన్లు కొట్టేసిన దుర్మార్గుడు ఇతడు. ఆవులపల్లి రిజర్వాయర్... అనుమతులు ఉన్నాయా? కాంట్రాక్టు చేపట్టింది పీఎల్ఆర్ కంపెనీయా, కాదా... పీఎల్ఆర్ కంపెనీ ఎవరిది? రైతుల పొట్టగొట్టి వాళ్లను ఆ ఊరి నుంచి తరిమేయాలనుకుంటున్నాడు. మంత్రులు వీళ్లే, ఎంపీలు వీళ్లే, కాంట్రాక్టర్లు వీళ్లే, మైనింగ్ వీళ్లదే, ఇసుక వ్యాపారం వీళ్లదే, మద్యం వ్యాపారం వీళ్లదే... ఇంకేమీ మిగలకుండా



ఊడ్చేశాడు. నా నియోజకవర్గంలో గ్రానైట్ కూడా కొట్టేశారు. రూ.30 వేల కోట్లు అవినీతితో సంపాదించిన దుర్మార్గుడు ఈ పాపాల పెద్దిరెడ్డి! ఈయన మళ్లీ విద్యుత్ మంత్రి కూడా. చార్జీలు పెరిగాయా లేదా... దానికంతటికీ కారణం ఇతడి పనులే. పుంగనూరులో దాడులు జరగని రోజు లేదు, అక్రమ కేసులు పెట్టని రోజు లేదు, అరెస్ట్ జరగని రోజు లేదు... వేలమందిపై కేసులు పెట్టారు. చౌడేపల్లి మండలం టీడీపీ అధ్యక్షుడు రమేశ్ రెడ్డిని కూడా అక్రమ కేసులో అరెస్ట్ చేశారు. అతడు ఒక్కడే కాదు... ఇలా అరెస్ట్ అయిన వాళ్ల జాబితా మొత్తం ఉంది. ఇతనొక రకం అయితే, జగన్ మోహన్ రెడ్డి ఒక సైకో. అతడు ఫ్రస్ట్రేషన్ లో ఉన్నాడు. ఒకసారి తండ్రిలేని బిడ్డను అన్నాడు. రెండోసారి అందరికీ ముద్దులుపెట్టి ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ తర్వాత బాదుడే బాదుడు! ఆ బాదుడు ఎవరైనా భరించే పరిస్థితిలో ఉన్నారా? మద్యం ధరలు పెంచేశాడు. ఈ జగ్గూ భాయ్ కరెంటు చార్జీలు పెంచాడా, లేదా? నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయా, లేదా? పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయా, లేదా? ఆస్తి పన్ను కూడా పెరిగింది. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేశాడు ఈ చెత్త ముఖ్యమంత్రి! 2019లో కోడికత్తి డ్రామా ఆడాడు. కోడికత్తితో హత్యాప్రయత్నం చేశామంట. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నాడు... గులకరాయి కనపడదు కానీ దెబ్బ మాత్రం తగులుతుంది.

# 3.03 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

- మొత్తం 4.30 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్నారు
- పోస్టల్ బ్యాలెట్ విషయంలో ప్రలోభాలకు గురయ్యే ఉద్యోగులపై కఠిన చర్యలు
- వివిఐపిల బందోబస్తుకు హాజరయ్యేపోలీసులకు 9న పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

**వెలగపూడి, మే 7 (వార్తాప్రభ) :** పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 4.30 లక్షల మందిలో ఇప్పటి వరకూ 3.03 లక్షల (70%) మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. మంగవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో తమను కలిసి ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన పలు విషయాలను వివరించారు. కొన్ని జిల్లాల్లో 3 వ తేదీన మరికొన్ని జిల్లాల్లో 4 వ తేదీన హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం అయిందన్నారు. కొన్ని చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాట్లకు సంబంధించి కొన్ని సమస్యలు తలెత్తిన వెంటనే వాటిని పరిష్కరించండ జరిగిందన్నారు. తాను స్వయంలో ఈ నెల 5 వ తేదీన విజయనగరం జిల్లాల్లో పర్యటించి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ను పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ పోస్టల్ బ్యాలెట్కు ధరఖాస్తు చేసుకున్న4.30 లక్షల మందిలో 3.20 లక్షల మంది ఉద్యోగులు, 40 వేల మంది పోలీసులు, హెూమ్ ఓటింగ్ కేటగిరీ క్రింద 28 వేల మంది, ఎసెన్షయల్ సర్వీసెస్ కేటగిరీ క్రింద 31 వేల మంది మరియు మిగిలిన వారిలో సెక్టార్ ఆఫీసర్లు, ఇతరులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో ఇప్పటి వరకూ 2.76 లక్షల మంది



ఉద్యోగులు ఫెసిలిటేషన్ సెంటర్లలోను మరియు హెూమ్ ఓటింగ్, ఎసెన్షియల్ సర్వీసెస్ కేటగిరీ క్రింద 28 వేల మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కున్నార న్నారు. అయితే కొంత మంది ఉద్యోగులు పలు రకాల కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకోనందున సంబందిత ఉద్యోగి ఏ ఆర్వో పరిధిలోనైతే ఓటు కలిగిఉన్నాడో ఆ ఫెసిలిటేషన్ కేంద్రం లో స్పాట్ లోనే ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా నేడు, రేపు కూడా అవకాశాన్ని కల్పించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రెండు రోజుల క్రితమే ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. అయితే ఈ విషయంలో నేడు కూడా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి అని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోని ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఉద్యోగి ఏ ఆర్వో పరిధిలో ఓటు హక్కును కలిగి ఉన్నాడో ఆ ఆర్వోను నేనుగా కలసి సంబందిత ఫెసిలిటేషన్ సెంటర్లో స్పాట్ లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును నేడు గాని, రేపు గాని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భారతీయ జనతా పార్టీకి విశ్వ హిందీ పరిషత్తు సంపూర్ణ సహకారం

- సంస్థ అఖిల భారత అధ్యక్షుడు అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్
- తెలుగుదేశం , బిజెపి, జనసేన కూటమి అభ్యర్థుల పక్షాన ప్రచారం



**విజయవాడ, మే 7 (వార్తాప్రభ) :** హిందీ, భారతీయ భాషల అభివృద్ధికి అండగా నిలుస్తామన్న ప్రధాని నరేంద్ర మోడీ భరోసా నేపథ్యంలో భారతీయ జనతా పార్టీకి ప్రస్తుత ఎన్నికలలో విశ్వ హిందీ పరిషత్తు సంపూర్ణ సహకారం అందించనుందని సంస్థ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు విశ్వ హిందీ పరిషత్తు జాతీయ కార్యవర్గం తీర్మానించి అచార్య యార్లగడ్డను ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమికి తగిన ప్రచారం చేయాలని ఆదేశించింది. అచార్య యార్లగడ్డ ఐక్యరాజ్య సమితిలో హిందీకి స్థానం కల్పించే క్రమంలో ఎనిమిది యూరేషియా దేశాలలో పర్యటిస్తుండగా, బుధవారం ఇండియా చేరుకోనున్నారు. తొలిదశలో గురువారం విజయవాడ పశ్చిమ, కైకలూరు, ఉండి శాసనసభ నియోజక వర్గాలలో, రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గంలో అచార్య యార్లగడ్డ పర్యటించి తమ సంఘీభావం తెలపనున్నారు. శుక్రవారం అనకాపల్లిలో ప్రచార కార్యక్రమానికి హాజరుకా నున్నారు. అనంతరం ధర్మవరం, రాజంపేటలలో పర్యటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారు. విశ్వహిందీ పరిషత్తు జాతీయ కార్యదర్శి బిపిన్ కుమార్ ఈ మేరకు నిర్ణయించారు.

# చంద్రబాబు దుర్మార్గపు వ్యాఖ్యలపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



**అమరావతి,మే 7 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని పదేపదే కించపరుస్తూ.. చంద్రబాబు చేస్తున్న దుర్మార్గపు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృందం కోరింది. ఈ మేరకు మంగళవారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల టీడీపీ అధినేత చేస్తున్న వ్యాఖ్యలు జుగుప్సాకరమని మల్లాది విష్ణు అన్నారు. పాణ్యం సభలో హిట్లర్, బిన్ లాడెన్, నార్కో, తాలిబన్ అంటూ.. ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా బాబు మాట్లాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అనకాపల్లి బహిరంగ సభలో అమ్మ మొగుడు, అమ్మమ్మ మొగుడు అని., హూ కిల్డ్ బాబాయ్ అంటూ మాట్లాడటం దారుణమన్నారు. రాజకీయ నాయకులంటే విలువలు, విశ్వసనీయ ఉండాలని.. అంతేగానీ ఓటమి భయంతో ఈవిధంగా దిగజారి మాట్లాడటం సరికాదన్నారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణ రంగాలలో విప్లవాత్మక సంస్కరణ తీసుకువచ్చి.. పేదరిక నిర్మూలన కోసం ఈ ప్రభుత్వం బహుముఖంగా పనిచేస్తోందని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. అది చూసి ఓర్వలేక చంద్రబాబు ఈర్ష్య, ద్వేషాలతో రగిలిపోతూ.. సీఎం జగన్ పై పదేపదే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కుంభకోణాలు పాల్పడినందుకుగానూ చంద్రబాబు అరెస్ట్ అయ్యారని.. దానిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రిని దూషించడం తగదన్నారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేయించగలరా?

- మోడీకి, బాబుకి మాజీ మంత్రి వడ్డే సవాల్

**విజయవాడ,మే 7 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని ప్రధానమంత్రి మోడీకి చెప్పి రద్దు చేయించగలరా? అని మాజీ మంత్రి, ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకి సవాల్ విసిరారు. బుధవారం ప్రధానమంత్రి మోడీ విజయవాడ రానున్న సందర్భంగా జరిగే బహిరంగ సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేయించే హామీ ఇవ్వగలరా? అని వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రశ్నించారు. ఈ యాక్ట్ ను అమలు చేయమని సిఫార్సేసింది బిజెపి కేంద్రప్రభుత్వం నేతృత్వంలోని నీతి ఆయోగ్ రూపకల్పన కాదా అని విమర్శించారు. నేడు విమర్శిస్తున్న టిడిపి అసెంబ్లీలో వారి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ యాక్ట్ సరైనదని మద్దతు పలకలేదా అని గుర్తు చేశారు. లోపల మద్దతు పలుకుతూ, పైకి మాటల గాంభీర్యం ప్రకటిస్తున్నారని టిడిపిని విమర్శించారు. ఈటీవీ, అన్నదాతల్లో యాక్ట్ అనుకూల కథనాలు కూడా ప్రచారం అయ్యాయని గుర్తు చేశారు. ఎప్పటికైనా ఈ యాక్ట్ ను ప్రశ్నించాలని, నిలదీయాలని, రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని బాబు ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి టిడిపి పొత్తుగా మారిందని ఎద్దేవా చేశారు. టిడిపి హయాంలో వచ్చిన భూసేకరణ సవరణ చట్టం ప్రకారం వైసీపీ ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల పేరుతో అక్రమాలకు పాల్పడిందని, ఈ అవకాశం టిడిపి ఇచ్చిందని గుర్తించుకోవాలన్నారు. బుధవారం విజయవాడలో జరిగే ప్రధానమంత్రి రోడ్డు షో లో ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేయిస్తామని ప్రకటించగలరా అని టిడిపిని మరోసారి సవాల్ చేశారు. ప్రత్యేక హెూదా కోసం హామీని, విభజన చట్టాల హామీలు నిలబెట్టగలుగుతారా అని ప్రశ్నించారు. 14వ కమిషన్ ఇవ్వద్దని చెప్పిందని ప్రధానమంత్రి అంటున్నారని వాస్తవానికి ఏపీకి బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా ఇవ్వటానికి వ్యతిరేకమని నిలదీశారు. బిజెపి ఆంధ్ర రాష్ట్ర హామీలన్నిటికీ తిలోదకాలు ఇచ్చిందని, బిజెపి ప్రభుత్వం ఆంధ్రులకు చెవుల్లో తామర పువ్వులు పెట్టొద్దని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో



సంవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందన్నారు. కొత్త ఉద్యోగాలు ఒక్కటి ఇవ్వలేదన్నారు. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టార న్నారు. అయినా 30 లక్షల కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయగలరా అని నిలదీశారు. విదేశీనల్లధనం ఏమైందన్నారు. ఏడాది పాటు రైతు ఉద్యమం సాగితే రైతు సమస్యలపై సంఘీభావం ప్రకటించిన టిడిపి బిజెపికి మద్దతు ప్రకటించడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. టిడిపి పార్టీ ఈ ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తు న్నదని దుయ్యబట్టారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ వాగ్దానాలన్నీ అసత్యాలని మండిపడ్డారు. బిజెపి మేనిఫెస్టోలో ఒక్క అంశం కూడా రైతుల డిమాండ్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, విద్యుత్తు సవర్ణ చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడించాలన్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రముఖ ఇంజనీరు కె.విజయ రావు, రిటైర్డ్ ఐఏఎస్ బి. శ్రీనివాస్ రావు, ఏపి రైతు సంఘాల రాష్ట్ర నాయకులు వై. కేశవరావు, చుండూరు రంగారావు, ఎలమందరావు, తోట ఆంజనేయులు, వీరబాబు, మరీదు ప్రసాద్ బాబు పాల్గొన్నారు. తొలుత ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం జరిగింది. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సమావేశం తీర్మానించింది.

# వైసీపీ అభ్యర్థులు ఇద్దరినీ గెలిపించండి

• నందిగామలో డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్



**పెడన,మే 7 (వార్తాప్రభ) :** రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని డా.బూరగడ్డ శ్రీనాథ్ పిలుపునిచ్చారు. వైసీపీ అభ్యర్థులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ఉప్పాల రాము విజయం కోసం ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు పెడన మండలం నందిగామ గ్రామంలో ఆయన పర్యటించారు. సీనియర్ వైసీపీ నాయకుడు జన్ను నాగమల్లేశ్వరరావు నివాసంలో ఆయన పలువురు వైసిపి నాయకులును కలుసుకొని మాట్లాడారు. అభ్యర్థులు ఇద్దరి విజయం కోసం నాయకులు కృషి చేయాలని సూచించారు. రెండు ఓట్లు కూడా తప్పనిసరిగా వైసిపి అభ్యర్థులకి వేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైసీపీ నాయకుడు జన్ను నాగమల్లేశ్వరరావు యర్రంశెట్టి మహా లక్ష్మయ్య పోలగాని లక్ష్మీనారాయణ పిల్లంగోల వెంకటస్వామి కటికల జోజి చేవేంద్ర ఎంపీటీసీ అంకెమ్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కన్నబాబు సతీమణి ప్రచారం



**కాకినాడ రూరల్,మే 7 (వార్తాప్రభ) :** వాకలపూడి 2వ సచివాలయంలో ఎఫ్ సి ఐ కాలనీలో షేక్ కరీం భాష, వైఎస్సార్ రాజు ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ సిట్టింగ్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సతీమణి కురసాల శ్రీవిద్య తన బృందంతో స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంపల రాణి సత్తిబాబు,హై స్కూల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు కొల్లుబోయిన భవాని,పులపకూర శ్రీదేవి వీర్రాజు, కల్లేపల్లి లీలావతి, అప్పారావులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నన్ను వెంకటేశ్వరరావు,పులప కూర వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి జగన్, జి ఎస్ ఎన్, మాజీ వాలంటీర్లు ఆర్టీసీ కాలనీ వాసులు బ్యాంకు కాలనీ, ఎఫ్సిఐ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి : పంతం నానాజీ



**కాకినాడ,మే 7 (వార్తాప్రభ) :** పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలకు రైతులంతా అప్రమత్తంగా ఉండాలని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ గురజానపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ రూరల్ పరిధిలో చాలా చోట్ల కోతలు పూర్తి చేసుకుని ధాన్యాన్ని ఆరబెట్టుకునే దశలో ఉన్నారన్నారు. ఆరుగాలం శ్రమించిన రైతులు నష్టపోకూడదని, చేలల్లో ఉన్న ధాన్యం ఒబ్బిడి చేసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా : సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ,మే 7 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో తాను చేసి చూపిస్తానని పశ్చిమ నియో జకవర్గ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా భవానిపురం లోని ఐరన్ యార్డ్ ను మంగళ వారం సందర్శించారు. వ్యాపార స్తుల ముఠాకూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం అంటే ఏమిటో తాను చేసి చూపిస్తానని అన్నారు. ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమన్నారు. నియోజవర్గ రూపురేఖలను మారుస్తానని సమగ్రాభివృద్ధి దిశగా నడిపిస్తానని హామీ ఇచ్చారు. వైసిపి ఐదేళ్ల విధ్వంస పాలనలో అన్ని రంగాలు కుంటుపడ్డాయన్నారు. వ్యాపారులకు అండగా ఉంటానని ముఠాకూలీల సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్ ఫెడరేషన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు ఐరన్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వక్కలగడ్డ శ్రీకాంత్ ప్రెసిడెంట్ రమణయ్య ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బెగ్ బిజెపి నాయకులు పైలా సోమినాయుడు రౌతు రమ్యప్రియ లింగాల అనిల్ కుమార్ టిడిపి యువ నాయకులు దూండీ రాకేష్ ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య బిజెపి టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడపల్లిలో గౌతమ్ రెడ్డి సతీమణి శ్రీ కీర్తి పర్యటన



**చేజర్ల,మే 7 (వార్తాప్రభ) :** మండలంలోని మడపల్లి గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి శ్రీ కీర్తి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిలను అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఆమె మడపల్లిలోని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ప్రజలను కోరారు.అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ప్రజలు అనూహ్య స్పందన చూస్తుంటే ప్రజలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తిరిగి మళ్లీ సీఎంగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున నాతో నడుస్తున్న తీరును చూస్తే ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి అంటే ఎంతో అభిమానం ఉందనిపిస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకుంటే ఈ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా మెరుగుపడు తుందని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారని అది ఆయనకు మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. మండలంలో ఆమె ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మడపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎవరికి పట్టం కట్టాలో ఆర్యవైశ్యులకు తెలుసు

• ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు



**విస్సన్నపేట,మే 7 (వార్తాప్రభ) :** ఏపీ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీకి పట్టం కట్టాలో ఆర్యవైశ్యులందరికీ తెలుసని చేసిన మేలుని ఎవరూ మరిచిపోలేరని ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం సలహాదారులు కుక్కడపు వెంకటరత్నం హనుమాన్ లడ్డు మీడియా సమావేశంలో చెప్పారు. ఈనాడు పేదవాడు ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాల ద్వారా భరోసా ఇస్తూ వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో కుల మత రాజకీయాలకు అతీతంగా అవినీతి రహితంగా సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు .వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డబ్బు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు తదితరులకు పింఛన్ల రూపంలో ప్రతినెల ఒకటవ తేదీన సూర్యోదయానికి ముందే తలుపు తట్టి మరి పింఛన్లు అందించిన ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ప్రభుత్వమని అందరికీ తెలిసిందే అన్నారు. చెప్పాడంటే చేసే వ్యక్తి వ్యక్తి వైఎస్ జగన్ అని ఓటరు దేవుళ్ళ గుండెలలో నాటుకుందన్నారు. ఆయన ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా ఇవ్వగలిగినవే చెబుతానని గ్రాఫిక్ మేనిఫెస్టో కాకుండా ప్రమాణ స్వీకారం నుండి అందించగలిగినవే ప్రకటించారు అన్నారు. విజయవాడ పార్లమెంటు వైసిపి అభ్యర్థిగా కేశినేని శ్రీనివాస్ (నాని) , తిరువూరు నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థిగా నల్లగట్ల స్వామిదాస్ లు హ్యాట్రిక్ గెలుపు తధ్యమన్నారు.

# ముగిసిన ఆస్మా ఉచిత వైద్య శిబిరం





**విస్సన్నపేట,మే 7 (వార్తాప్రభ) :** స్థానిక మండ కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదుట ఉన్న చైతన్య ఆర్థో కేర్ నందు ఆస్తమా ఉచిత పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ నెక్కలపు చైతన్య మీడి యా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ ఆస్తమాతో ఇబ్బంది పడేవారు చాలామంది ఉంటారని అయితే చలికాలంలో వచ్చే సమస్యగానే చూడకూడదని ఏ కాలమైనా ఈ సమస్య ఉన్న ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రపంచ ఆస్తమా దినోత్సవం( మే 7) సందర్భంగా డాక్టర్ చైతన్య ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం గొప్ప వరం అని అన్నారు . ఆస్తమా వ్యాధిగ్రస్తులు ప్రతినిత్యం జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా వాయు కాలుష్యం పర్యావరణ కాలుష్యం ఎక్కువగా ఉన్నచోట ఆస్తమా వ్యాధి మరింత తీవ్రమవుతుందని ఈ కారణాల వలన ఆస్తమా పెరుగుతోందని చాలామందికి తెలియదు అన్నారు. కొన్ని కొన్ని చిన్న చిన్న విషయాలు అనుకుంటాము కానీ అవి ఆస్తమాను పెంచేందుకు దోహదపడతాయని మనకు తెలియదు అని చెప్పారు. పిడుగుపాటు వలన ఆస్తమా సమస్య పెరుగుతుందని పిడుగులు పడే సమయంలో ఇంట్లో ఉండటం మంచిదని బయట తిరగకూడదు అని శీతాకాలంలో చెవిలో దూది పెట్టుకోవాలని లేదా చెవులను కప్పే టోపీ ధరించాలని కట్టెలు మండే చోట ఎప్పుడూ ఉండకూడదని ఆయన తెలిపారు. ఆస్తమా రోగులు బలమైన స్మెల్లింగ్ పెర్ఫ్యుములు క్లీనింగ్ ప్రొడక్ట్ వంట వాసనలు మానసిక ఒత్తిడి పెరిగిన ఇబ్బంది పడతారన్నారు. అతిగా తినవద్దని తిన్న వెంటనే నిద్ర పోకూడదని కెఫిన్ కార్బోనేటెడ్ డ్రింక్స్ ఆల్కహాల్ సిట్రస్ ఫుడ్ వంటి ఆహారం చాక్లెట్లు ఉప్పు పదార్థాలు తినకూడదన్నారు. అధిక వ్యాయామం చేయకూడదన్నారు. చైతన్య ఆర్థో కేర్ అధినేత డాక్టర్ ఎన్ చైతన్య మాట్లాడుతూ ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా 25 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల అందించామన్నారు.

# సేవా చేసే భాగ్యం కల్పించండి..

• ఎన్నికల ప్రచారంలో సునీల్ సతీమణి





**కాకినాడ రూరల్,మే 7 (వార్తాప్రభ) :** సేవా తత్పరుడు, మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన చలమలశెట్టి సునీల్ కు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరుతూ సునీల్ సతీమణి బిందు ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చలమల శెట్టి సునీల్ కు మద్దతుగా ఆయన సతీమణి బిందు ప్రచారం నిర్వహించారు.మంగళవారం కాకినాడ రూరల్ రమణయ్యపేట శివారు సర్పవరం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నా జువెల మెడోస్ అపార్ట్మెంట్స్ లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అపార్ట్మెంట్ కాలనీ వాసులతో మమేకమై కాలనీ వాసులను ఆకర్షిస్తూ తన నిగర్వి, నిడారంబరుడు అయిన తన భర్తకు బ్యాలెట్ లో 2వ నెంబరులో గల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం వైసిపీ బీసీ సెల్ నాయకులు కాదా సతీష్,లీలా కృష్ణ ఆధ్వర్యంలో బిందు పుట్టినరోజు సందర్భంగా కాలనీవాసుల మధ్య కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, మహిళలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి ఆశయం సాధనకు కృషి చేయాలి: సునీల్

• వైసీపీలో వంద మంది యువకులు చేరికల పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన సునీల్



**కాకినాడ,మే 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయం సాధనకు యువత కృషి చేయాలని వైసీపీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కోరారు.మంగళవారం కాకినాడ ఫిషింగ్ హార్బర్,కరప మండలం పెనుగుదురు వలసపాకల గ్రామం నుండి సుమారు వంద మందికి పైగా యువకులు విజయ్ గోపాల్, రాగిరెడ్డి హనీ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ పార్టీలో చేరారు. వీరికి చలమలశెట్టి సునీల్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని. పేద ప్రజలను ఆదుకునే వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి ప్రజల మనసులో నిలిచారని. ప్రజలకు మంచి చేస్తున్న వైసీపీ ప్రభుత్వాని మళ్లీ గెలిచి జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే రాష్ట్ర బాగుంటుందని యువకులు భారీ సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు.అప్పారావు,సుజిత్, బుజ్జి,గణేష్,అప్పన్న,అభి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో సహజ వనరుల దోపిడి

• పారిశ్రామికవేత్తలకు తగ్గిన ఆసక్తి - పెట్టుబడులు వెనక్కి • ఎన్నికల ప్రచారంలో వెల్లడించిన గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం,మే 7 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవం-గ్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఈరోజు ఉదయం ఆయన గన్నవరం మండలం బి.బి గూడెం, గొల్లనపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్డీయే కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామ ప్రజలు బ్రహ్మరధం పట్టారు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా ఎదురేగి ఘనస్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ధర్పణంగా టిడిపి - జనసేన సంయుక్త మ్యానిఫెస్టో నిలిచిందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం సద్వినియోగం చేసుకోవాల్సిన సహజ వనరుల్ని అవినీతి, అక్రమాస్తుల సంపాదన కోసం వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ప్రకృతి విధ్వంసం క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్ర ప్రజల సంపద వేల కోట్లు దోచుకొని భవిష్యత్తు తరాలు సహజ వనరులను దూరం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఈ ఐదేళ్లలో జరిగిన ప్రకృతి వినాశనం, సంపద ధ్వంసం పై జ్యూడిషియల్ విచారణ జరిపించి భాద్యులపై చర్యలు తీసుకుంటామని, ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన సహజ వనరుల్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రం బాగు కోసం ఉపయోగించేలా తెలుగుదేశం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణాల నిలుపుదల, ప్రజావేదిక కూల్చివేతతో మన రాజధాని బ్రాండ్ ఇమేజ్ ను దారుణంగా డ్యామేజ్ చేశారని, తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణాలిచ్చేందుకు వచ్చిన ప్రపంచ బ్యాంక్, ఏషియన్ బ్యాంక్ లు వెనక్కి వెళ్ళిపోయాయని, కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం సడలిందని అన్నారు. మన ప్రభుత్వం రాగానే రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి, నిలిచిపోయిన రాజధాని పనులను శరవేగంగా పూర్తిచేసి, తిరిగి రాష్ట్ర ఇమేజ్ ని మెరుగు పరచి ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలపై భారం మోపుతూ, కార్మిక హక్కులను హరిస్తున్న వైసీపీని చిత్తు చిత్తు గా ఓడించాల్సిన భాధ్యత ఆయా వర్గాలపై ఉందని అన్నారు. తెదేపా, జనసేన కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్ర స్థానంలో నిలిపే దిశగా ఉందని దీనిని అమలు చేసే శక్తి, సామర్థ్యాలు కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. పేద ప్రజలకు సేవచేస్తూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపాలని దృఢమైన సంకల్పంతో ఉన్నానని, ప్రజలందరూ మొదటి ఓటును గాజుగ్లాసు గుర్తుకు వేసి మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థియైన వల్లభనేని బాలశౌరికి, రెండవ ఓటు సైకిల్ గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, దాసరి విజయ రామారావు, పలగాని వేణు, యనమదల సతీష్, గణపవరపు శాంతకుమారి, కంచర్ల సూర్య, జూపల్లి సురేష్, మండవ లక్ష్మీ, బోడపాటి రవి కుమార్, నల్లబాబు, బుల్లిబాబు, మాచినేని సుధీర్, మండవ అన్వేష్, లావు వంశీ, యనమదల సుబ్బారావు, అంకెం రామారావు, తోట గిరి ప్రసాద్, అంకెం నాగరాజు, పిల్లి రామారావు, గుండ్రం రాము, నిమ్మకూరి ప్రతాప్, బడుగు గోపి, కొలుసు రాంబాబు, పులపాక దేవకుమార్, సుధాకర్, మెండెం సుబ్బారావు మరియు టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన పగడాల పేట మత్స్యకారులు



**కాకినాడ రూరల్,మే 7 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామం పగడాల పేట జనసేన నాయకులు చోడిపల్లి గంగాధర్ ,గ్రామ కమిటీ అధ్వర్యంలో పగడాల పేట ప్రాంతానికి చెందిన మత్స్యకార నాయకులు సూరాడ రాంబాబు నాయకత్వంలో పెద్దలు, యువకులు 30 మంది నేడు తూరంగిలో కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, తెలుగు దేశం,భాజపా పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (పంతం నానాజీ) సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

# అల్లూరికి నివాళులు అర్పించిన వైసీపీ నేతలు



**విజయవాడ,మే 7 (వార్తాప్రభ) :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు నగర వైసిపి నేతలు ఘనంగా నివాళులర్పించారు. బుడమేరు సెంటర్లోని వైసిపి విగ్రహానికి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లఖంరాజు సునీత ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని నాని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి అల్లూరి చేసిన త్యాగాలను వారు కొనియాడారు .అల్లూరి సీతారామరాజు పై ఉన్న అభిమానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టారని ఈ సందర్భంగా సునీత అన్నారు. ఈ కార్యక్రమం లో జానారెడ్డి, పెద్దబాబు, చంద్రశేఖర్,లక్ష్మి,వర్మ, వికాస్ ,శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను మండలంలో గొల్లు కృష్ణ శొంఠి నాగరాజు ఎన్నికల ప్రచారం



**కృత్తివెన్ను,మే 7 (వార్తాప్రభ) :** ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గొల్లు కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సొంటి నాగరాజు తో కలిసి ఆయన కృత్తివెన్ను మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుం టుందని అన్నారు. కేంద్రంలో ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. కృత్తివెన్ను మండలంలో భారీగా వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఇప్పుడు చివరి కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లింగాల సుధాకర్ రావు పెడన పట్టణ డాక్టర్ సిహెచ్ వి అప్పారావు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంతం నానాజీ రోడ్డు షో... గురజనాపల్లిలో ఘన స్వాగతం



**కాకినాడ రూరల్,మే 7 (వార్తాప్రభ) :** కరప మండలం గురజనాపల్లిలో జనసేన, మతెలుగు దేశం, భాజపా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ రోడ్డు షోలో పాల్గొని ఇంటింటా ప్రచారం చేసి అనంతరం ప్రచార రథంపై నుండి గ్రామస్థులకు అభివాదం చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించిన కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, తెదేపా,భాజపా ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పం తం వెంకటేశ్వర రావు (పంతం నానాజీ) ప్రచారంలో పాల్గొన్న జనసేన, తెదేపా, భాజపా పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు జన సైనికులు,వీర మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో పదనిసలు



**పెడన,మే 7 (వార్తాప్రభ) :** రాజకీయ నాయకులు ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ పని ఎన్నికలు వచ్చినప్పుడు మరి ఎక్కువగా ఉంటుంది. వృద్దులు కనిపిస్తే వాటేసుకుంటారు. పసిపిల్లలు కనబడితే ఎత్తుకొని ముద్దులాడుతుంటారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నూటికి నూరు శాతం మార్కులు పడతాయి. మరి ఆ పార్టీ నాయకులు కూడా ఆయన్ని అనుసరిసరించడం సహజం. పెడన నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఉప్పాల రాము ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డిని మక్కీకి మక్కి దించేసాడు.

# పేదోడి కష్టాలు తీర్చేది కాంగ్రెస్ పార్టీనే!!

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు
- ఇచ్చిన మాట ప్రకారం పక్కాగా గ్యారంటీలు అమలు
- మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం శాసనసభ్యులు



**పెద్దపల్లి/ రామగుండం: మే 7 (వార్తాప్రభ ప్రతినిధి)** పేదోడి కష్టాలు తీర్చేది కాంగ్రెస్ పార్టీనే అని రామగుండం నియోజకవర్గం ప్రజలకు తెలియజేశారు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం పక్కాగా గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అడ్డాల బ్యాక్ టు కాంగ్రెస్!!

- మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో చేరిక
- పార్టీ బలోపేతం కోసం విశిష్ట కృషి చేస్తానని ప్రతిజ్ఞ

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 7 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరపాలక సంస్థ 31వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు అడ్డాల స్వరూపారామస్వామి బ్యాక్ టు కాంగ్రెస్ నినాదం ఎత్తుకున్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం సీతానగర్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సభలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. సభా ముఖంగా అడ్డాల మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం విశిష్ట కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. రాజకీయ జన్మను ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ఈటల రాజేందర్ కు కళాకారుల సంఘం మద్దతు




**హైదరాబాద్ :మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్ గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు వాయిద్య కళాకారుల జాతీయ సంఘం మద్దతు తెలుపుతున్నట్టు సంఘం అధ్యక్షుడు తెలిపారు. మంగళవారం మల్కాజ్ గిరి లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంకిత భావం కలిగిన ఈటెల విజయానికి కృషి చేస్తామన్నారు బివి మోహన్ కృష్ణ మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా వీటిలకు మద్దతు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్యాండ్ కళాకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, హుస్సేన్, సురేష్, నగేష్, లక్ష్మీనారాయణ, కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

# వర్షపు నీరే జీవనాధారం లిలి దానిని కాపాడుకోవడం మన బాధ్యత

## –పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్

## ముదిరాజును అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ మే 7 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణ కోసం అనునిత్యం తపిస్తూ ఇంకుడు గుంతలు తీయండి, వర్షపు నీటిని ఒడిసి పట్టండి అంటూ పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తమ మద్దతును తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సూరారం కాలనీ లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి వెళ్తున్న సమయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తారసపడి పర్యావరణ పరిరక్షణ వాహనాన్ని ఆపి పర్యావరణ పరిరక్షకుడు కోల రవీందర్ ముదిరాజుకు తమ మద్దతుని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమృద్ధిగా నీరు, పచ్చదనం, సకాలంలో వర్షాలతో పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కావున పర్యావరణ ప్రేమికులే కాకుండా ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఇందుకు అనుగుణంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పర్యావరణ పరిరక్షణకై ప్రత్యేక నిధులు కేటాయించి పచ్చదనాన్ని పెంచామన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని వడిసిపట్టినట్లయితే భూగర్భ జలాలు అడుగంటవన్నారు. అనంతరం కోల రవీందర్ ముదిరాజును వారు శాలువాతో సత్కరించారు.

# పశువుల కాపరులు మాదిరి టార్చర్!!

- ఎర్రటి ఎండలో క్యాంపెనింగ్ • ప్రైవేటు టీచర్ల బాధ వర్ణనాతీతం • సినిమా చూస్తున్న విద్యాశాఖ అధికారులు • కన్నూరి లక్ష్మణ్ రావు, ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 7 (వార్తాప్రభ ప్రతినిధి)** పశువుల కాపరులు మాదిరి టార్చర్ అనుభవిస్తున్నారు ప్రైవేట్ పాఠశాల టీచర్లు అని తీవ్ర భాదన వ్యక్తం చేశారు ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నందు, వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్ రావు. ఈ మేరకు ప్రకటనలో ప్రైవేట్ టీచర్ల బాధను తెలియజేశారు. ఎర్రటి ఎండలో క్యాంపెనింగ్ చేయిస్తూ రోజుకు 20 మంది పైగా పేరెంట్స్ ని కలవాలని టార్గెట్లు మరి విధించి అనారోగ్యం పాలయ్యేలా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరికి ఏమైతే మాకేంటి.. మాకు నాలుగు అడ్మిషన్లు దొరికాయా...నాలుగు డబ్బులు వచ్చాయా అనే ఆలోచనతో యాజమాన్యాలు ప్రవర్తిస్తున్న తీరును తీవ్రంగా ఎండ కట్టారు. ఇక ఆఫీసు రూములకే పరిమితమైన విద్యాశాఖ అధికారులు సినిమాను చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు తప్ప ప్రైవేట్ టీచర్ల బాధను పట్టించుకోవడంలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేసి ప్రైవేట్ టీచర్ల బాధకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు.

# కంటికి కునుకు లేకుండా "కొప్పుల" ప్రచారం!!

- తీవ్ర స్థాయిలో శ్రమిస్తున్న మాజీ మంత్రి • బాపు (కేసీఆర్) కావాలి.. రావాలి అంటే కారు గుర్తుకే ఓటేయండి • కొప్పుల ఈశ్వర్, మాజీమంత్రి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 7 (వార్తాప్రభ ప్రతినిధి)** కంటికి కునుకు లేకుండా "కొప్పుల" పార్లమెంట్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి మొదలుకొని సాయంత్రం 9 గంటల వరకు సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపు కోసం తీవ్ర స్థాయిలో శ్రమిస్తున్నారు. నేరుగా అన్ని వర్గాల వారిని కలిసి ఓటు తనకే



వేయాలని అభ్యర్థిస్తున్నారు. బాపు (కేసీఆర్) కావాలి.. రావాలి అంటే కారు గుర్తుకే ఓటేయండి అని చేతులు జోడించి మరి విజ్ఞప్తి చేస్తున్నారు. తాజాగా మంగళవారం సింగరేణి బొగ్గు గనుల పైన కార్మికులతో, వివిధ కుల సంఘాలతో, న్యాయవాదులతో సమావేశమై వివిధ అంశాలను తెలియజేశారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తూ జాతిపితగా పేర్కొన్న కెసిఆర్ నాయకత్వం మళ్లీ కావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సందర్భంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాజీ మంత్రికి ప్రచారంలో వెన్నెముకగా నిలుస్తూ కష్టిస్తున్నారు.

# దేశాన్ని ముందుకు తీసుకెళు తున్న మోడీకే మన మద్దతు

- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బిజెపినేత రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారన్నారనీ బిజెపి రాష్ట్ర నేత రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో ఇంటింటి ప్రచారం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని అలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆయన తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి పోలింగ్లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని రవి కుమార్ యాదవ్ కోరారు. ఇంటింటి ప్రచారంలో కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, శంకరయ్య, శ్రీహరి యాదవ్, గోపాల్ రావు, మనోజ్, రేపాన్ రాజు, లక్ష్మణ్, తిమ్మయ్య, భాస్కర్ గౌడ్, సాయి, భాస్కర్ రెడ్డి, స్రవంతి, లలితా రెడ్డి, కవిత, మమత, జయశ్రీ, రేణుక, కళ్యాణ్, బంటి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ భారీ మెజార్టీతో గెలిపించండి

## –ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఇంటింటి ప్రచారం

**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ, మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్, హరిజన బస్తి, సాయి నగర్ తండా, గుట్టల బేగంపేట, వడ్డెర బస్తీలో ఇంటింటికి ప్రచారంలో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. మియాపూర్ నుండి రామచంద్రపురం వరకు మెట్రో రైలు తెచ్చే బాధ్యత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షలు, మహిళలకు 500లకే సిలిండర్, ఆడబిడ్డలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, తెలంగాణ పేదలకు 4 లక్షల ఇళ్ళు, తెలంగాణ నిరుద్యోగులకు 3 నెలల్లో 30వేళ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదని అన్నారు. ఆని మీ అందరి సహకారంతో చేవెళ్ల నుండి రంజిత్ రెడ్డి కి లక్ష మెజారిటీ ఖాయంగా అందించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి,మే 7 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్, శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని 121కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విఠల్, మందుల శివ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం మరియు పాదయాత్రలో పాల్గొన్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో సోపాన్ రావు, పోషాల రాజు, వెంకటేష్ యాదవ్, కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, డేవిడ్, మల్లేష్, నర్సింహ చారి, రాంచందర్, కమల్, లోకేష్, రాంరెడ్డి, నర్సింహ గౌడ్, రామారావ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో భారీ చేరికలు

- నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు –ముప్పు శ్రీనివాసరెడ్డి






**కీసర, నాగారం,మే,7:(వార్తా ప్రభ)**కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నారని ముప్పు రామిరెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పరిధి 20వ వార్డు గోపి కృష్ణ కాలనీ వాసులు మాజీ జెడ్పిటిసి ముప్పు రామిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు 20వ వార్డు కౌన్సిలర్ సుమిత్ర సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరారు. వీరందరికీ మాజీ జెడ్పిటిసి ముప్పురామిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగారం పట్టణ అధ్యక్షులు ము ప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని



పలువురికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సి.ఎం.ఆర్.ఎఫ్– ఎల్.ఓ.సి) ద్వారా మంజూరైన 2,20,000/– రెండు లక్షల ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి.ఎం.ఆర్.ఎఫ్– ఎల్.ఓ.సి మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా క్షేమమే బి.ఆర్.ఎస్. ప్రభుత్వ లక్ష్యంగా కెసిఆర్ ఆధ్వర్యంలో కృషి జరిగిందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ, ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆ పథకం ఆదుకుంటున్నదన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, నవాజ్, కటిక రవి, ఆరవ రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు

**నిజాంపేట్ మే 7 (వార్తాప్రభ) :** అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ చౌరస్తాలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర సంగ్రామంలో ఒక



మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం. అగ్గి పిడుగు. మన్నెం విప్లవ వీరుడు. తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీర కిశోరం మన అల్లూరి సీతారామ రాజు అని, భారత స్వాతంత్ర ఉద్యమాన్ని విప్లవ పథం వైపు నడిపిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు రవికాంత్, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, అల్లూరి సీతారామరాజు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించండి.

## –మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ.

**కూకట్ పల్లి, మే 7(వార్తాప్రభ):**చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ పిలుపునిచ్చారు. మల్కాజ్ గిరి పార్లమెంట్, కూకట్ పల్లి



నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ లోని, కూకట్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా గొట్టిముక్కల దేశాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరయ్యారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మోలుగు భీంరావు, మేకల రమేష్, సంజీవరావు, నాగార్జున, గోవింద్ గౌడ్, బాబు, కూతురు సురేష్, భాను, బొట్టు రాజా, వెంకటేష్ జ్యోతి, కృష్ణవేణి, పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీ ప్రజలను అన్ని పార్టీలూ మోసం చేస్తున్నాయా?

ఏ పార్టీ అయినా.. ప్రజలకు సేవ చేస్తామని చెబుతాయి. ఇది అన్ని పార్టీల కామన్ ఫ్యాక్టర్. కానీ, ఇక్కడే రెండు అంశాలు ఉంటాయి. ఒకటి ప్రజా సేవ, రెండు రాష్ట్ర సేవ. రాష్ట్రం అభివృద్ధి చెందితే.. ఆటోమేటిక్ గా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయి. దీనిలో ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. కానీ, ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో ఏపీ విషయాన్ని తీసుకుంటే.. రాష్ట్రం గురించిన చర్చ ఎక్కడా జరగడం లేదు. కీలకమైన విభజన చట్టంలోనే పేర్కొన్న అంశాలను ఏ ఒక్కరూ ప్రస్తావించడం లేదు. ఒక్క కాంగ్రెస్ పార్టీ తప్ప.వైసీపీ ఇస్తున్న దానికంటే.. రెండు మూడింతలు ఎక్కువగా ఇస్తామని చెబుతున్న టీడీపీ అయినా.. ప్రశ్నిస్తానని చెబుతున్న పవన్ పార్టీ అయినా.. ఎక్కడా రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించ డం లేదు. ఇక, ఐదేళ్లు అధికారంలో ఉండి సాధించలేక పోయినా.. వైసీపీ కూడా.. ఆయా అంశాలపై పెదవి విప్పడం లేదు. కానీ, జనాలకు కావాల్సింది.. తాత్కాలిక ఉపశమనమా? అంటే.. కాదనేది అందరూ చెబుతున్న మాటే. రాష్ట్రానికి విభజన హక్కు చట్టం ప్రకారం కీలకమైన అంశాలు రావాల్సి ఉంది.వీటిని అంతర్గత చర్చల్లోనో.. లేక.. అవకాశం వచ్చినప్పుడో,.. అన్ని పార్టీలూ చెబుతున్నవే. మరోవైపు.. విభజన చట్టం కాల పరిమితి కూడా.. పదేళ్లు తీరిపోతోంది. %-%పదేళ్లలో వీటిని అమలు చేయాలి%-% అనిరాసి ఉన్న విభజన చట్టానికి రేపు జూన్ 1 వస్తే.. పదేళ్లు పూర్తవుతాయి. కానీ, వాటిలో పేర్కొన్న పోలవరం ప్రాజెక్టు పూర్తికానీ, ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే అంశం కానీ.. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కానీ, ఉత్తరాంధ్ర, రాయలసీమకు ఇచ్చే(వెనుకబడిన జిల్లాలు) ప్రత్యేక ప్యాకేజీ విషయంపైనా ఎవరూ మాట్లాడరు.మధ్యలో తెరమీదికి వచ్చిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. రాజకీయ వస్తువుగానే చూస్తున్నారు కానీ.. కీలక పార్టీలు ఏవీ కూడా.. దీనిపై ఇతమిత్థంగా ప్రకటన చేయడం లేదు. కేంద్రంపై పోరాడి సాధించుకుందామనే ఆలోచన దిశగా అడుగులు కూడా వేయడం లేదు. టీడీపీ, జనసేనలు వీటిపై మాట్లాడవు. ఇక, ఈ చిచ్చుకు ప్రధాన కారణమైన బీజేపీతో ఈ పార్టీలు చేతులు కలిపాయి. దీంతో ఆయా అంశాలకు నీలు వేసినట్టుగా వ్యవహరిస్తున్నాయి. దీంతో రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు.. అభివృద్ధికి దోహద పడే అంశాల విషయంపై ఆయా పార్టీలు.. ఏపీ ప్రజలను మోసం చేయడం కాక మరేమిటనేది.. విజ్ఞుల మాట.చంద్రబాబు నుంచి జగన్ వరకు ఎవరు మాట్లాడినా.. మీకు ఇంతిస్తాం.. మీరు మాకు ఓటేయండి.. అని అడుగుతున్నారే తప్ప.. కీలకమైన ఈ విషయాలు సాధిస్తామని ఒక్కరంటే ఒక్కరు మాట మాత్రంగా కూడా ప్రస్తావించడం లేదు. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ మాత్రమే వీటిని ప్రశ్నిస్తోంది. ఎక్కడ ఏ వేదిక ఎక్కినా .. తన అన్న, సీఎం జగన్ ను తిడుతున్న వైఎస్ షర్మిల.. వాటితో పాటు.. ఏపీ అంశాలను కూడా ప్రస్తావిస్తున్నారు.తొలి సంతకం.. హోదాపైనే ఉంటుందని, పోలవరం పూర్తి చేస్తామని.. ఉత్తరాంధ్ర, రాయల సీమలకు.. ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెబుతున్నారు. కానీ, చిత్రం ఏంటంటే.. ఏపీని విడగొట్టిన నేపథ్యంలో ఆ పార్టీకి ప్రజలు దూరమయ్యారు. ఇప్పటి వరకు కాంగ్రెస్‌ను ఆదరించాలనే ఆలోచన కూడా రావడం లేదు. సో.. ఈ పార్టీకి ఓటు బ్యాంకు లేదు. కంఠ శోష తప్ప! ఉన్న పార్టీలు.. అలా వెనుకడుగులు వేస్తున్నాయి. ఈ పరిణామాలను గమనిస్తే.. ఏపీని మోసం చేయడం కాదా! అనే ప్రశ్నలు తెరమీదికి వస్తున్నాయి.

## కొండమీద కొండూరులో ఎన్డిఎ ఎన్నికల ప్రచారం

**అనుమసముద్రంపేట మే 07 (వార్తాప్రభ)** మండలంలోని కొండమీద కొండూరు గ్రామములో మంగళవారం ఎన్డిఎ కూటములు ప్రచారం నిర్వహించారు. ఎన్డిఎ బలపరుస్తున్న తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి సైకిల్ గుర్తు మీద భారీ మెజారిటీ సాధించే దిశగా ప్రచారం నిర్వహించారు.ఏ ఎస్ పేట బీజేపీ మండల అధ్యక్షులు



చెంచులు రెడ్డి జనరల్ సెక్రటరీ పెంట్యాల వెంటేశ్వర్లు నాయుడు కిసాన్ మోర్ఛా కార్యదర్శి కప్పరపు వెంకటేశ్వర్లురెడ్డి నీలం వీరబ్రహ్మం పెనుబాకల రాజశేఖర రెడ్డి గ్రామ బీజేపీ నాయకులు వడ్లమూడి రవి తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో టిడిపి నాయకులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గంలో పిట్టల దొరలు సూట్ కేసులతో తిరుగుతున్నారు

### వైసీపీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ తరుపున ప్రచారం లో హెచ్చరిక

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల ప్రచారం భాగంగా మంగళవారం 55 వ డివిజన్ కార్పొరేటర్ సిరంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఎర్రకట్ట కొండ ప్రాంతంలో ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం అభివృద్ధి వివరిస్తూ జరగబోవు ఎన్నికల్లో పెత్తందారుడికి సామాన్యుడికి జరగబోవు సంగ్రామంలో జగన్మోహన్ రెడ్డి సైన్యములో ఒకడు షేక్ ఆసిఫ్ గెలుపుకి అల్లాహ్, అమ్మవారి ఆశీస్సులు



పుష్కలంగా ఉన్నాయని పగటి వేషధారులు పశ్చిమ లో పర్యటిస్తున్నారు.ఓటర్లు జాగ్రత్త. అంటూ వైసీపీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్లు అడపా శేషు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ,సుభాని ఖాన్,షేక్ సలీం,జిఎంసి భాష, వెంకటలక్ష్మి,జీవన్, దుర్గా భవాని,పద్మ,ఏనుగుల సునీల్, ఘని,ఆర్కే రెడ్డి,వసంత,డేవిడ్, వడ్డాది అనిత,తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభ్యర్థిని చూసి ఓటేయండి ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

- సాయి అమరావతి హైట్స్, విజ్ఞేష్ హైట్స్,అస్త్ర అపార్ట్మెంట్ లకు మౌలిక సదుపాయాలకు తోడ్పాటు అందిస్తా
- ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అభ్యర్థుల గురించి ప్రజలకు అంచనా ఉండాలని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చనుమోలు ఫ్లై ఓవర్ సమీపంలోని రామరాజ్య నగర్ ప్రాంతంలో మంగళవారం పర్యటించారు. సాయి అమరావతి హైట్స్, అస్త్ర అపార్ట్ మెంట్స్, విజ్ఞేష్ హైట్స్, శివదుర్గ ఎన్ క్లేవ్ వాసులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలను సూచనలను స్వీకరించారు. విజయవాడకు దూరంగా ఉన్న రామరాజ్య నగర్ లో తాగునీరు కలుషితమవుతోందని, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని సుజనాను స్థానికులు అభ్యర్థించారు. సుజనాకు అసోసియేషన్ పెద్దలు వాండ్రసి సూర్యప్రకాష్ ఉమాశంకర్ ,తాండ్ర విజయసారధి, కావూరి లలిత ,స్వాగతం పలికారు. ప్రజాస్వామ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధమని, పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై సరైన నిర్ణయం తీసుకోవాలని సుజనా కోరారు. మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. ప్రజలు ఓడిస్తారని తెలిసే పక్క నియోజకవర్గానికి వెల్లంపల్లిని బదిలీ చేశారని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వ్యక్తి కార్పొరేటర్ గా డివిజన్ అభివృద్ధి కోసం ఏం చేశారో ప్రజలకు కూడా అంచనా ఉండాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన ఒక్క అభివృద్ధి పని కూడా తనకు కనిపించలేదన్నారు. ఏ మొహం పెట్టుకుని వైసీపీ నాయకులు ఓట్లు అభ్యర్థిస్తున్నారో అడగాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని నాయకులను ప్రజలందరూ నిలదీయాలన్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలని గత ఎన్నికల కంటే ఓటింగ్ పెరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించానని సుజనా వివరించారు. విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, స్థానిక పెద్దలు జెమిని సుధాకర్, నందిరాజు, గాలి రాధాకృష్ణ చింతాడ రాము ,రమేష్, పవన్,జమ్ము శ్రీను,బొలిశెట్టి బ్రహ్మానందం, యేమినేని వెంకట రమణ, స్థానిక మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లోని రాజా మాణిక్యం ఎన్ క్లేవ్ ను కూడా సుజనా సందర్శించారు అపార్ట్ మెంట్ వాసులతో మాట్లాడి సమస్యలను సూచనలను విన్నారు. త్రాగునీరు కలుషితమవుతున్నాయని స్థానిక మహిళలు చెప్పగా సమస్యలను పరిష్కరిస్తానని సుజనా హామీ ఇచ్చారు.స్థానిక పెద్దలు ఈటే వంశీ ,చల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరంజీవి హయగ్రీవ్ పుట్టినరోజున భోజనం ప్యాకెట్ల వితరణ




**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హరివిల్లు ఫౌండేషన్ సభ్యుడు దాసరి వెంకటేష్ – శ్రీమతి బిందుశ్రీ నాగలక్ష్మి దంపతుల కుమారుడు చిరంజీవి హయగ్రీవ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా గాంధీనగర్ కూడలిలో పేదలకు, నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ చేస్తున్న సేవాకార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని తమ కుమారుడి మొదటి పుట్టినరోజును ఒక మంచి సేవాకార్యక్రమంతో జరుపుకోవాలని భావించి ఈ భోజన వితరణ కార్యక్రమాన్ని తమ ఫౌండేషన్ ద్వారా చేయడం తమకెంతో ఆనందాన్ని కలుగజేస్తుంది అని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధానకార్యదర్శి అయిన డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ ఈరోజుల్లో పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి సందర్భాలలో చాలామంది పార్టీలు ఏర్పాటుచేసుకుంటున్నారని, కానీ తమ సభ్యులు మాత్రం అందుకు భిన్నంగా అటువంటి ప్రత్యేకమైన రోజులను కూడా సామాజిక సేవాకార్యక్రమాలు చేయడానికే ఇష్టపడతారని, అలాగే ఈరోజు తమ ఫౌండేషన్ సభ్యుడు వెంకటేష్ కూడా తమ కుమారుడి మొదటి పుట్టినరోజుని ఇటువంటి సేవాకార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పత్తికాయల లక్ష్మణరావు, ఇమ్మడి భార్గవ్, రాజు మరియు దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జైభారత్ సమగ్ర ప్రణాళిక

- మోదీజీ రోడ్ షోయేనా? ఏపీకి చేసేదేమైనా ఉందా?
- ఇన్నాళ్ళూ ఊరుకుని, అమరావతి ఇపుడే గుర్తొచ్చిందా?
- జైభారత్ నేషనల్ పార్టీ పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాన పార్టీలు రాజీపడిపోతున్నాయని, చేసిన తప్పులకు ఇరుపక్షాలకు ఓటర్లు బుద్ధి చెప్పాలని జైభారత్ నేషనల్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. అమరావతికి స్వయంగా శంకుస్థాపన చేసిన పెద్ద మనిషి మోదీజీ, ఇన్నాళ్ళూ ఊరుకుని, ఇపుడే గుర్తొచ్చినట్లు రోడ్ షో చేస్తున్నారని ఆయన విమర్శించారు. జైభారత్ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు మంగళవారం బ్యాటరీ టార్చ్ ప్రచారాన్ని విస్తృతంగా చేశారు. విజయవాడ హోల్ సేల్ పూల మార్కెట్లో, రాజీవ్ గాంధీ వెజిటబుల్ మార్కెట్లో, శివాలయం వీధి, కెనాల్ రోడ్ లో ప్రచారాన్ని పోతిన రాము నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్లో బహిరంగ సభలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి జైభారత్ నేషనల్ పార్టీ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. తమ పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ, ఆర్థిక నిపుణుల సహకారంతో మ్యానిఫెస్టో సిద్ధం చేశారని, దానికి రాష్ట్ర ప్రజలు, మేధావుల నుంచి సానుకూల స్పందన లభిస్తోందన్నారు. విజయవాడ నగరాభివృద్ధికి, ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి తాను ప్రత్యేక ప్రణాళిక కూడా సిద్ధం చేశాన్నారు. నియోజకవర్గానికి ఏటా 100 కోట్లతో అభివృద్ధి చేసే ప్రణాళిక తమ వద్ద ఉందని, దీనితో ఏ పని చేయాలో కూడా ఓటర్లే నిర్ణయిస్తారని పోతిన రాము చెప్పారు.

**మోదీజీ రాక దేనికి సూచిక?** నేర చరిత్ర ఉన్న విజయవాడ పశ్చిమలో ఎన్.డి.ఎ. అభ్యర్థి కోసమే, ప్రధాని మోదీజీ విజయవాడకు వస్తున్నారా? అని పోతిన వెంకట



రామారావు ప్రశ్నించారు. కృష్ణా కెనాల్ రోడ్డులో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, మోదీజీని తాము పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించాలని ఆహ్వానిస్తున్నామన్నారు. వన్ టౌన్లో ఇరుకు సందుల్లో, పారిశుధ్యలోపాలు అసౌకర్యాలతో అవస్థ పడుతున్న కొండప్రాంత వాసులను కూడా ప్రధాని పట్టించుకోవాలన్నారు. నాడు అమరావతి శంకుస్థాపనకు వచ్చిన పెద్దమనిషి, ఈరోజు వచ్చి అమరావతి, ప్రత్యేక హోదా, నిర్దిష్ట రైల్వేజోన్, విశాఖ ప్రయివేటీకరణపై ప్రకటన ఇపుడే చేయగలరా అని ప్రశ్నించారు. కేవలం ఎన్.డి.ఎ. పేరుతో ఓ ఆర్థిక నేరగాడి కోసం ఇక్కడికి వస్తే సరిపోదన్నారు. పోతిన రాముతోపాటు బ్యాటరీ టార్చ్ ప్రచారంలో జైభారత్ రాష్ట్ర కోఆర్డినేటర్ పసుపుల సుబ్బరాయుడు, కార్యదర్శి రవికిరణ్, లీగల్ సెల్ అధ్యక్షుడు మహంత్ నాయర్, తూనుగుంట్ల పవన్ కుమార్, బెజవాడ నాని, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సంబంధించిన విజ్ఞాపనలు ఫిర్యాదులు చేయవచ్చు

### సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్

**మచిలీపట్నం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏవైనా విజ్ఞాపనలు ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.తాను గన్నవరం కేసరపల్లిలో ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిథి గృహంలో బస చేస్తున్నట్లు, విషయ తీవ్రతను బట్టి సెల్ నెంబర్ 871 2693654 సంప్రదించవచ్చని తెలిపారు.




## 42 వ,డివిజనులో మండుటెండలో పాదచాలకు చల్లని మజ్జిగ పంపిణీ

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాసవి వనిత విద్యాధరపురం క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి సురేష్ సహకారంతో భవానిపురం 42 వ డివిజన్ ట్రెండ్స్ దగ్గరపాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు లలిత కుమారి, కామాక్షి దేవి, స్రవంతి, వెంకట రామ సుబ్బారావు, శ్రావణి, అనిల్ కుమార్, నాగరాజ్,లోచెన్, స్థానిక జనసేన నాయకులు షాహిద్ ఆదిత్య రెడ్డి, అశోక్ కుమార్, కానాల వినోద్ కుమార్, వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

## 46,47 డివిజన్ల లో ఎంపీ కేశినేని చిన్ని,ఎమ్మెల్యే సుజనా చౌదరి గెలుపు కోసం అప్పికట్ల జవహర్ ప్రచారం





**విజయవాడ పశ్చిమ, మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ నగరం అన్ని విధాల సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే విజయవాడ ఎంపీగా కేశినేని శివనాద్ (చిన్ని)ని, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే గా బిజెపి అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరిని గెలిపించాలని కోరుతూ స్థానిక 46,47 డివిజన్లలో యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఆయా డివిజన్ల లోని అడ్డరోడ్డు, ఐజాక్ పేట, అలీ నగర్, మార్కెట్ ,లంబాడి పేట ప్రాంతాల్లో తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పికట్ల జవహర్ మాట్లాడుతూ చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని చెప్పారు. అలాగే విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని , విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేగా సుజనా చౌదరి లను గెలిపించడం ద్వారా విజయవాడ నగరం అభివృద్ధి చెందుతుందని జవహర్ చెప్పారు. ప్రణాళిక బద్ధంగా విజయవాడ నగరాన్ని, అలాగే విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో షేక్ సాదిక్, వంగూరి చంటి ఎస్.కె . నౌషీన్, ఎస్కే షాహేరా , బిజెపి నాయకులు మరడాన జేజి బాబు, ఎస్కే సుభాని,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ.. తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ



ప్రచార కమిటీ, విజయవాడ అర్బన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 42వ డివిజన్ ఓల్డ్ హెచ్ బి కాలనీలో పర్యటిస్తూ జనసేన పార్టీ బలపరిచిన బిజెపి అసెంబ్లీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ(సుజనా) చౌదరి కి కమలం గుర్తుపైన, పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని) కి సైకిల్ గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు....లిఈ ఇన్నాళ్లూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అనే పేరుతో ప్రజల్ని మాయ చేస్తూ తాను లబ్ధి పొందాడానీ, అదేవిధంగా ప్రజలను అనేక రకాల పన్నులతో ఇబ్బంది పెడుతూ డబ్బు వసూలు చేసుకుంటున్నాడని తెలియజేశారు....ఈ కార్యక్రమంలో జన సైనికులు ఆదిత్య రెడ్డి, షాహిద్, దాసు, కానాల వినోద్ కుమార్, ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఆధ్వర్యంలో 54 వ,డివిజనులో ఎన్నికల ప్రచారం

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టిడిపి జనసేన పార్టీ బలపరిచిన భారతీయ జనతా పార్టీ ఉమ్మడి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ని జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించమని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 54వ డివిజన్లో ఆంబోతు వారి పాకలు, కట్ట వారి వీధి, ఉర్దూ స్కూల్ సందు నందు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బేగ్, రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) ఇంటింటికీ తిరిగి ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర, ముందు తరాల బంగారు భవిష్యత్తు కోసం సైకిల్ ,కమలం గుర్తుల పై ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైవీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఓటర్ల కు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు రాజావుల్లా, కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్, అధికార ప్రతినిధి సత్తార్, మోబిన్, మరియు మైనారిటీ నాయకులు, టిడిపి బిజెపి జనసేన పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శిఖరమంత నాయకుడు..కొండప్రాంత ప్రజలకు కొండంత అండగా

- కొండలెక్కగలను... జనం వెతలు తీర్చగలను
- పేదలతో ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే

అభ్యర్థి సుజనా మమేకం



**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో అధిక భాగం ప్రజలు కొండల పైనే నివసిస్తున్నారు. ముఖ్యంగా పేద వర్గాల ప్రజలే ఎన్నో కష్టాలతో కొండలపై బతుకుని వెళ్లదీస్తున్నారు. ఇప్పటి వరకు ఏ ప్రజా నాయకుడు ఈ కొండల శిఖరాగ్ర భాగం వరకు వెళ్లింది



లేదు. అయితే నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరి మాత్రం కొండలపై ప్రచారానికే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారు. కార్పొరేట్ సెక్టర్ నుంచి వచ్చిన సుజనా ఇలా పెదవర్గాల ప్రజలను స్పృశించ గలరా... అనే కొందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ అలవోకగా కొండల మెట్లు ఎక్కేస్తున్నారు. కొండ ప్రాంతాల ప్రజల సమస్త కష్టాలను ఆకళింపు చేసుకున్నారు. కొన్నిచోట్ల సౌకర్యం లేని ప్రదేశాల్లో, మెట్ల పైనే సుజనా కూర్చుని ప్రజలతో మాట్లాడారు. అసలు తమ కోసం ఇంత శ్రమకు ఓర్చి కొండలపైకి ఎక్కిన నాయకుడిని ఇదే తొలిసారిగా చూడడం అని ప్రజలు అంటున్నారు. రాజకీయ లబ్ధి కోసం రాలేదని, ప్రతి సమస్యను తీర్చేందుకే తాను మీ ముందుకు వచ్చానంటూ కొండ ప్రాంతాల ప్రజలకు సుజనా భరోసా ఇస్తున్నారు.

## సర్నాల గెలుపుకు జ్యేష్ఠ శ్రీనాధ్ ప్రచారం



**రెడ్డిగూడెం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు గెలుపుకోసం మైలవరం మాజీ శాసనసభ్యులు, సీనియర్ నేత జ్యేష్ఠ రమేష్ బాబు కుమారుడు జ్యేష్ఠ శ్రీనాధ్ ఆదివారం నాడు రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎస్సీ ఏరియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. సర్నాల తిరుపతిరావు తమ్ముడు స్వామి మరియు కుమార్తె భవాని తో కలిసి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ఈ ప్రచారంలో శ్రీనాథ్ పాల్గొని స్థానికుడు, బలహీన వర్గాలకు చెందిన సర్నాల తిరుపతిరావు కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం ఇచ్చారనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివంగత సుష్మ గౌడ్ 25వ జయంతి సందర్భంగా కుట్టు మిషన్ పంపిణీ.




**గుంటూరు టౌన్ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగతసుష్మ గౌడ్ 25వ జయంతి సందర్భంగా సుష్మ గౌడ్ ఫౌండేషన్ కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు జల్లెడ శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యం లో కృష్ణా జిల్లా తోట్లవల్లూరు గ్రామంకు చెందిన పేదమహిళ చిట్టిబోతు రమాదేవి కి కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....గత 25సంవత్సరాలు గా మా ట్రస్టు నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం.మునుముందు అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి ఆ భగవంతుడి ఆసీసులు కలిగించాలని మెము చెసే ఈ చిరూ సహాయం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమము లో సంస్థ కార్య దర్శి జల్లెడ ఓంకారం ఉపాధ్యక్షులు . నాగ వెంకటశివ ప్రసాద్ గౌడ్. ప్రధాన కార్యదర్శి జల్లెడ సుష్మా రావు గౌడ్. కోశాధికారి జల్లెడ జయా సుస్మితా రావు గౌడ్. సహ కార్య దర్శి.హరితా గౌడ్. తన్మయ ఝూన్సీ. తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీరావు.



**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఇబ్రహీంపట్నం జూపూడిలోని నోవా, నిమ్రా కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని కౌంటింగ్, స్ట్రాంగ్ రూములను మంగళవారం కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా.పి. సంపత్ కుమార్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ నెల 13వ తేది పోలింగ్ అనంతరం ఈవీఎంలను నోవా, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాల భవనాలలో భద్రపరచడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సాంగ్ రూముల వద్ద భద్రత తదితర చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ ,భద్రత ఏర్పాట్లపై కూలకుశంగా చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత పటిష్టంగా ఉండాలని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో నిరంతర నిఘా ఉంచాలన్నారు. కౌంటింగ్ హాల్ లో ఓట్ల లెక్కింపుకు అనువైన సౌకర్యాలను పరిశీలించి స్ట్రాంగ్ రూముల పక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండేటట్లు చూడాలన్నారు. లెక్కింపు టేబుల్స్, పోలింగ్ ఏజెంట్ లు వచ్చే మార్గం చుట్టూ పక్కల శాంతి భద్రతల చర్యలను పరిశీలించారు.

# ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించండి

- చంద్రబాబు, జగన్‌లు మోదీ చేతిలో కీలుబొమ్మలే......
- ముస్లింకు రిజర్వేషన్లు రద్దు చేయటం రాజ్యాంగ విరుద్ధం
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- సీపీఐ అభ్యర్థికి మద్దతుగా స్కూటర్ ర్యాలీ

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోవటానికి ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పిలుపునిచ్చారు. మోదీ పదేళ్ల పానలో రాజ్యాంగానికి విఘాతం ఏర్పడుతున్న పరిస్థితుల్లో కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీలు కలిసి ఇండియా కూటమిగా ఏర్పాటైనట్లు చెప్పారు. ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించిన స్కూటర్ ర్యాలీలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ, వైసీపీలో ఏ ఒక్కటీ అధికారం చేపట్టినా బీజేపీకి నష్టం లేదన్నారు. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరిపై కేసులు ఉన్న కారణంగా వారు మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారుతారని చెప్పారు. అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుందన్నారు. మహారాష్ట్రలో ప్రజలు ఎన్నుకున్న పభుత్వాన్ని కూల్చి తనకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా బీజేపీ ప్రభుత్వాల్ని పడేస్తుందని హెచ్చరించారు. రాష్ట్రాల్ని తన గుప్పెట్లో పెట్టుకునేందుకు ఎంతకైనా తెగిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తే అధికార పార్టీలో చీలిక తెచ్చి తనకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందటానికి మొదటి అయోధ్య రాముడ్ని ప్రచారం చేశారని, దాన్ని ప్రజలు పట్టించుకోలేదన్నారు. తరువాత కాంగ్రెస్ గెలిస్తే హిందూ మహిళల మంగళసూత్రాలు తాకట్టు పెట్టుకుంటారని ప్రచారం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందన్నారు. దీంతో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రధాని మోదీ, అమిత్ షా కొత్త ప్రచారం ప్రారంభించారని చెప్పారు. ఉత్తర భారతదేశంలో బీజేపీ గ్రాఫ్ బాగా పడిపోయిందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామనటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలకు 5శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించటం జరిగిందన్నారు. దీని కోసం ఒక కమీషన్ ఏర్పాటు చేశారని కమీషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముస్లింల కోసం 4శాతం రిజర్వేషన్లు కల్పించటం జరిగిందన్నారు.



ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న వారిపై కేసు నమోదు చేయాలన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాల ద్వారా అధికారంలోకి రావటానికి బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించటం సహజం అన్నారు. అయితే పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఎన్డీఏ అభ్యర్థి కులాల వారీగా, మతాల వారీగా ఏసీ కళ్యాణ మంటపాలకు పిలిపించి ఓట్లు అడగటాన్ని ప్రజలు గర్హిస్తున్నారని తెలిపారు. బ్యాంకులకు రూ.5,700 కోట్లు ఎగనామం పెట్టిన బ్యాంకు దొంగలు పోటీ చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారికి ఓటు వేస్తే విజయవాడ నగర ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. ప్రజలు ఆలోచించి సీపీఐ తరుపున పోటీ చేస్తున్న తనకు 'కంకి%-%కొడవటి' గుర్తుపై విజయవాడ పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ఇక్కడ జరిగే ఎన్నికలు ధన బలానికి, జన బలానికి మధ్య జరుగుతున్న పోటీ అన్నారు. నియోజకవర్గ సరిహద్దులు తెలియని వారు డబ్బుంది కదాని ఇక్కడికి వచ్చి పోటీ చేస్తే ఓట్లు వేస్తారనుకోవటం పొరపాటు అన్నారుతాను గెలిస్తే 22 డివిజన్‌లలో 22 కార్యాలయాలు పెట్టిన ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని చెపుతున్నారంటే పరోక్షంగా తాను ప్రజలకు అందుబాటులో ఉండనని ఒప్పుకున్నట్లే అవుతుందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే జి.కోటేశ్వరరావు గెలిపించాలని కోరారు. ర్యాలీ ముగింపు సభలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల రక్షణ కోసం ఇండియా కూటమి అభ్యర్థులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే మత విద్వేషాలు కలిగిస్తారని చెప్పారు. అంబేద్కర్ రాసిన లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని మార్చేస్తారని హెచ్చరించారు. ఈ ర్యాలీ భవానీపురం దర్గా సెంటర్ వద్ద ప్రారంభమైన స్వాతి థియేటర్, ఊర్మిళా నగర్, ఆర్టీసీ వర్క్‌షాపు, కుమ్మరిపాలెం సెంటర్, చెరువు సెంటర్, సీతార సెంటర్, ఎర్రకట్ట బ్రిడ్జి, చిట్టినగర్, శ్రీనివాసమహల్, గణపతిరావు రోడ్డు, పంజా సెంటర్, ఎర్రకట్ట, మసీదు సెంటర్, కేదారేశ్వరపేట, పెజ్జోనిపేట, పూర్ణానందపేట మీదుగా కరుణా హోటల్ సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సీపీఎం నాయకులు బోయ సత్యబాబు, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కులతో చెలగాటం ఆడుతున్న జగన్ కి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధం

- మాజీ మేయర్ తాడి శకుంతల
- జగన్ పాలనపై విమర్శనాస్త్రాలు ప్రజా స్వామ్య హక్కులుకాలరాస్తున్న జగన్
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తక్షణం రద్దు చేయాలి
- పిచ్చి తుగ్లక్ పాలను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం
- వ్యవస్థల్ని తారుమారు చేసేందుకు జగన్ ప్రయత్నం
- మూడు వేల రూపాయల పెన్షన్ అన్ని సమస్యలకు పరిష్కారం కాదు
- ఈ ఎన్నికలు అన్యాయం, అవినీతి, న్యాయం ధర్మం మధ్యపోరాటం
- జగన్ తీరు రాజ్యాంగ విరుద్ధం..చట్ట విరుద్ధం
- ప్రధాని మోదీ యాత్రను విజయవంతం చేస్తాము
- ప్రధాని రాకను స్వాగతిస్తున్న ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గ ప్రజలు

**విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జగన్ ప్రజల ఆస్తుల్ని, పొలాల్ని దోచుకోవటానికి జగన్ తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజా హక్కులతో చెలగాడటం ఆడటమేనని, ప్రజా హక్కుల్ని కాలరాస్తున్న జగన్ కి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా వున్నారని విజయవాడ మాజీ మేయర్, తెలుగుదేశం మహిళా నాయకురాలు తాడి శకుంతల అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రాష్ట్ర ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని ఎండగడుతూ., బుధవారం విజయవాడలో రోడ్ షోకి రానున్న ప్రధానమంత్రి మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు బిసి, ఎస్సీ, ఎస్టీ బహుజన సంఘాల నుంచి ఆహ్వానం పలుకుతున్నట్లు తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో తాడి శకుంతల మాట్లాడుతూ దారుణమైన పరిస్థితుల్లో వైసిపి పై తెలుగు దేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతికి వ్యతిరేకంగా జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రజల ఆస్తుల్ని కొల్లగొట్టాలని చూస్తున్నాడన్నారు. గత ఆరునెలలుగా ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా లాయర్లు న్యాయపోరాటం చేస్తుంటే వ్యవస్థల్ని తారు మారు చేయటానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. పిచ్చి తుగ్లక్ తీసుకువచ్చిన ఈ నల్లచట్టాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. జగన్ పరిపాలన విషయం పక్కన పెట్టి రెవెన్యూ చట్టంలోకి ప్రజల ఆస్తుల హక్కులలోకి ప్రవేశిస్తున్నాడని... జగన్ తీరు రాజ్యాంగ విరుద్ధం..చట్ట విరుద్ధమన్నారు. జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి వారి ఆస్తుల పత్రాల జిరాక్స్ వారి దగ్గర పెట్టుకొని, ఒరిజినల్ డాక్యుమెంట్స్ అప్పగిస్తారా అని ప్రశ్నించారు. ఇడుపుల పాయ దగ్గర నుంచి బెంగుళూర్ ప్యాలెస్ వరకు లెక్కలేని ఆస్తులు ఇద్దరికి వున్నాయి. ఆ ఆస్తుల ఒరిజినల్ పత్రాలు అప్పగించి..జిరాక్స్ పత్రాలు మాత్రమే



దగ్గర పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ చట్టం చేసినట్లు జగన్ ప్రచార సభల్లో మాట్లాడటం విడ్డూరంగా వున్నాన్నారు. ప్రజా హక్కుల్ని కాలరాసిన కాలరాసిన వారు ప్రజాజీవితంలో ముందుకు వెళ్లలేదన్నారు.జగన్ కి ప్రాథమిక హక్కుల పట్ల కనీస జ్ఞానం లేని పరిస్థితి నెలకొందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు ప్రశ్నించరని...భరిస్తారని, తప్పులు,మోసాలు చేయవచ్చునని జగన్ అనుకుంటే కుదరదని..అలా అనుకోవటం జగన్ పొరపాటని చెప్పారు.. మే 13న జరగబోయే ఎన్నికలు అన్యాయం, అవినీతి, న్యాయం ధర్మం మధ్య జరుగుతున్నాయని..ఈ సమరంలో ప్రజా మద్దతు ఎన్డీయే కూటమికి వుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని ఎన్డీయే కూటమి అభ్యర్థులు, విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ భారీ మెజార్టీతో గెలవనున్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే జగన్ తెచ్చిన ఈ దుర్మాపు చట్టాన్ని రద్దు చేసేందుకు రెండో సంతకం చేయనున్నారని తెలియజేశారు. బుధవారం విజయవాడ లో ప్రధాన మంత్రి మోదీ, చంద్రబాబు , పవన్ కళ్యాణ్ నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

**సజ్జల పై విమర్శనాస్త్రాలు** విజయవాడ స్థానిక వ్యవస్థల్లో ప్రశ్నించే తత్వం లేని నాయకులకి పదవులిచ్చి, పెత్తనం మరోకరు చేస్తున్నారని సజ్జల రామకృష్ణరెడ్డి పై విమర్శనాస్త్రాలు సంధించారు. విజయవాడలో మేయర్ ఎవరో చెప్పలేని పరిస్థితి వుందన్నారు.దోచుకోవటమే పనిగా పెట్టుకున్న విజయవాడ మేయర్ కి కొండప్రాంతంలో నీళ్ల సమస్య కనిపించటంలేదా..ఆసమస్య గురించి ఎందుకు ఆలోచించటం లేదని ప్రశ్నించారు.స్థానిక వ్యవస్థలపై పెత్తనం చేసే సజ్జల రామకృష్ణ రెడ్డి కి విజయవాడ కొండ ప్రాంతంలో పది లక్షల మంది జనాభా వుంటే వారికి పట్టాలు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు కలగలేదో చెప్పాలన్నారు. విజయవాడ కార్పొరేషన్ బిల్డింగ్ ఎందుకు ఆగిపోయింది..అది కూడా మీ లెక్కల్లో వేసుకుని కబ్జా చేసే ఆలోచనతో ఒక రాయి కూడా వేయలేదా అంటూ విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో ప్రజా సోషలిస్ట్ కూటమి చైర్మన్ జై ఆంధ్ర జయబాబు పాల్గొన్నారు .

## మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూతుల పరిధిలో వైసిపి ప్రచారం

**విస్సన్నపేట మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విస్సన్నపేట మండలంలో అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో వైసిపి పార్టీ డెమో ఈవీఎం ప్రచారాన్ని ఉధృతం చేసింది .మండల కేంద్రంలో 178 వ బూత్ పరిధిలో రెడ్డి నటరాజ్ నాయకత్వంలో డెమో కార్యక్రమం ప్రజలకు తెలియజేశారు. నమూనా ఈవీఎం బ్యాలెట్లు చూపించి రెండిటి పైన రెండవ నెంబర్ గ్రీన్ బటన్ నొక్కి ఒక ఓటు ఎంపీ అభ్యర్థి కేసినేని నానికి రెండవ ఓటు తిరువూరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లగట్ల స్వామి దాసు కు మీ పవిత్రమైన ఓటు వేసి దీవించవలసిందిగా ఓటరు దేవుళ్లను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసి డైరెక్టర్ రెడ్డి శేషగిరి కోట శ్రీనివాసరావు శీలం శ్రీను ,మీసాల సత్యనారాయణ నందేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు



## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వీరత్వానికి నిదర్శనం - ఎమ్మెల్యే గాంధీ



**కూకట్ పల్లి,మే7 (వార్తాప్రభ):**భారత స్వాతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి ఆ పోరాటంలోనే ప్రాణాలర్పించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 100 వ వర్ధంతిని పురస్కరించుకుని ఉషముళ్ళపూడి కమాన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి అరికెపూడి గాంధీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడుహాఅల్లూరిహాసీతారామరాజు అని , మన్యం ప్రజలలో విప్ల బీజాలుహా నాటి ప్రజలనుహా చైతన్యహా పరిచిహా హాస్వతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చైతన్య పరిచినహా మహానుభావుడుహాఅల్లూరిహాఅని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 22 ఏళ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని,సాయుధ పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి విముక్తి లబిస్తుందని నమ్మి తెల్లదొరల పైకి విల్లు ఎక్కుపెట్టిన ధీరుడని అతి చిన్న వయసులోనే బ్రిటిషర్లను 2 సంవత్సరాలు కంటిమీద కునుకు లేకుండా చేసి గడగడలాడించిన అల్లూరిని తుపాకులతో కాల్చి చంపుతున్న వందేమాతరం అనే నినాదించిన గొప్ప మహానీయుడు అని తెలియజేశారు. అయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని , ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచినా గొప్ప వ్యక్తి అని, ఆయన అడుగు జాడలో యువత నడవాలనిహాఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, మరియు క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎన్ డి ఏ ఎన్నికల ప్రచారం

**కలువాయి, మే 07 (వార్తప్రభ)** : నెల్లూరు జిల్లా కలువాయి మండలం దాచూరు గ్రామంలోని కమ్మపాలెం, ముక్కుతిప్ప నాలుగోరోజు సర్పంచ్ రాజుల అనురాధ మరియు ఉపసర్పంచ్ ఉండేలా శ్రీనివాసులురెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సోమయ్య ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ గారికి సైకిల్ గుర్తు పైన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు గారికి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. సందర్భంగా వారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో రాష్ట్రంలో కూడా చంద్రబాబు అధికారంలోకి రావాలని అలా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన



తెలిపారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పరిపాలన చేసిందని ప్రజలను అష్ట కష్టాలకు గురిచేసిందని ఒక రూపాయి డబ్బులు ఇచ్చి పది రూపాయలు ప్రజల దగ్గర నుంచి వసూలు చేసిందని దీన్ని ప్రజలు గమనించి మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ గారిని ఎంపీగా వెలగపల్లి వరప్రసాద్ రావు గారిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. అలాగే ఈవీఎం మిషన్లో ఓటు ఎలా వేయాలో ఈవీఎం నమునతో ప్రజల్లో అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి కారుమంచి నరేష్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కొలుమూరు వేణురెడ్డి, వంగూరు నారాయణరెడ్డి, నర్ల దొరబాబు, మునగాల రామ్మోహన్, పెంచాలస్వామి, శంకర్ రెడ్డి, హరిప్రసాద్, శివ, వెంకటేశ్వర్లు, జగదీష్, కుమార్ మొదలగు కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలు తీర్చేందుకు కృషి: ఎన్నికల ప్రచారంలో మల్లాడి రాజేంద్రప్రసాద్



**కాకినాడ,మే 7 (వార్తాప్రభ) :** ఎన్ డిఏ కూటమి అధికారంలోకి వస్తే మత్స్యకారుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని జనసేన పార్లమెంటు ఎన్నికల సభ్యుడు మల్లా డి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం దుమ్ములపేట వార్డులలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రాజేంద్ర ప్రసాద్ ఇంటిట ప్రచారం నిర్వహించారు.ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు బ్యాలెట్ నెంబరు 4,ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ బ్యాలెట్ నెంబరు 9 గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరుతూ బ్యాలెట్ నమూనాతో అవగాహన కల్పించారు.దుమ్ములు పేటలో ఉన్న ప్రతీ సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా మన మత్స్యకార సమస్యలపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించా రాన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ సిటీ 10వ డివిజన్ ఇంచార్జి దాసరి వీరబాబు మోసా యోసేపు కాకినాడ జిల్లా మత్స్యకార వికాస విభాగం వైస్ ప్రెసిడెంట్ జనసేన నాయకులు వాసుపల్లి కోటేశ్వరరావు, వాసుపల్లి రామారావు, సూరాడ ప్రసాద్, కనగాల ధనరాజు, కుందు ధన, మోస ఆనంద్, చిన్నాజీ, గంటా దైవదాస్, దూడ కోదండ, మోస సతీష్, గద్దె పల్లి యోసేపు, టిడిపి 10వ డివిజన్ ఇన్చార్జిలు మూగు రాజు, చోడిపల్లి సతీష్ , ఎర్రి పిల్లి రాము, మాదా ఆంధ్రియా, బిజెపి నాయకులు చింతకాయల ముత్యాలు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పంతం నానాజీకి జన నీరాజనం..

● రోడ్డు షోలో పోటెత్తిన జనం



**కాకినాడ రూరల్,మే 7 (వార్తాప్రభ) :** జనసేన,టీడీపీ బీజేపీ కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) ఎన్నికల ప్రచారంలో భాగంగా నడకుదురులో జన నీరాజనం పలికారు.కరప మండలం నడకుదురులో కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, రోడ్డు షో చేపట్టారు. ఇంటింటా ప్రచారం చేసి అనంతరం ప్రచార రథంపై నుండి గ్రామస్థులకు అభివాదం చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ ప్రచారంలో తమ అభిమాన నాయకుడు నానాజీకి గజమాలు వేసి, మహిళలు హరతులు ఇస్తూ విజయీభవ అంటూ దీవించారు.ఈ రోడ్డు షోలో పెద్ద ఎత్తున జనసేన,తెలుగు దేశం, భాజపాల రాష్ట్ర,జిల్లా,మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు జనసైనికులు,వీర మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఓటెయ్యండి



**కంకిపాడు,మే 7 (వార్తాప్రభ) :** కంకిపాడు మండలంలోని కోమటి గుంట, జగన్నాధపురం, క్రిస్టియన్ పేట గ్రామాల్లో మంగళవారం జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి కూటమి పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి బోడె ప్రసాద్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలుపరిచే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తే రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన అందించే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేయాలంటే సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలన్నారు. మోడీ ప్రధానమంత్రి కావాలంటే కూటమి అభ్యర్థి బాల సౌరికి గ్లాస్ గుర్తుకి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పెనమలూరు నియోజకవర్గం సమన్వయకర్త ముప్ప రాజా, కూటమి నాయకులు సూదిమెల్ల రవీంద్ర, దేవినేని రాజా, నాగేశ్వరరావు, తుమ్మల జగదీష్, కుటుంబరావు, రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ వీరవల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం



**హనుమాన్ జంక్షన్,మే 7 (వార్తాప్రభ) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో గన్నవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని మోహన్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోసుల శివ భారత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నక్కాగాంధీ, ఎంపీపీ వై నగేష్, జడ్పీటీసీ కే గంగాభవాని, జేసీసీ మండల కన్వీనర్ అదిరినేని శేషగిరిరావు, గ్రామ పార్టీ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయినబాబి, అల్లాడి తెరిసా, ఆత్మూరి బాలాజీ, దూసరి నిర్మల, నందమూరి కృష్ణ ప్రసాద్, మోర్ల ఆంజనేయులు, గండి చిన్నారావు, రాయి శివ పార్వతి, బొడ్డు జగన్, బొడ్డు శ్రీధర్, టి రమేష్, కాటమల పండు, ఎం యోహాన్, సిహెచ్ బుజ్జి, తదితర పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వాల శక్తి అల్లూరి సీతారామరాజు - కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ) :** భారత స్వాతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి.ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం.సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి ఆ పోరాటంలోనే ప్రాణాలర్పించిన మన్యం విప్లవ వీరుడు.ఆ మహనీయుడి100 వర్ధంతిని పురస్కరించుకుని ఉషముళ్ళపూడి కమాన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని,మన్యం ప్రజలలో విప్ల బీజాలు నాటి ప్రజలను చైతన్య పరిచి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చైతన్య పరిచిన మహానుభావుడు అల్లూరి అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు అదేవిధంగా భారత దేశ స్వాతంత్రము కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు,అల్లూరి సీతారామరాజు 22 ఏళ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని, సాయుధ పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి విముక్తి లభిస్తుందని నమ్మి..తెల్లదొరల పైకి విల్లు ఎక్కుపెట్టిన ధీరుడు అని అతి చిన్న వయసులోనే బ్రిటిషర్లను 2 సంవత్సరాలు కంటిమీద కునుకు లేకుండా చేసి గడగడలాడించిన అల్లూరిని తుపాకులతో కాల్చి చంపుతున్న వందేమాతరం అనే నినాదించిన గొప్ప మహనీయుడు అని,అయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని,ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచినా గొప్ప వ్యక్తి అని,ఆయన అడుగు జాడలో యువత నడవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు,మరియు క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడిని మీలో ఒకడిని నన్ను ఆదరించి గెలిపించండి-సర్నాల

● పేదవాళ్ల జెండా మైలవరం గడ్డ పై ఎగుర వేయాలి ● కందులపాడు,చేగిరెడ్డిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు

● ప్రచారంలో హుషారు నింపిన వైసీపీ కుర్రకారు







**జి.కొండూరు,మే 7 (వార్తాప్రభ) :** స్థానికుడిని మీవాడిని మీలో ఒకడిని నన్ను ఆదరించి గెలిపించండి మన మైలవరం నియోజక వర్గాన్ని మనమే అభివృద్ధి చేసుకుందా మని మైలవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు మండలంలోని కందులపాడు,ఆ గ్రామ శివారు చేగిరెడ్డిపాడు, చిన నందిగామ గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో వైసీపీ కుర్రకారు పార్టీ శ్రేణుల్లో హుషారు నింపారు.జై జగన్, జైజై సర్నాల అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.మరోవైపు మేమంతా సిద్ధం అంటూ మహిళా కార్యకర్తలు చిందులేస్తూ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా సర్నాల మాట్లాడుతూ నవరత్నాల తోనే పేదవాడి సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు.పేదవాళ్ల జెండా మైలవరం గడ్డ పై ఎగుర వేయాలని పిలుపునిచ్చారు.పేదవాడు సంతోషం గా ఉండాలంటే వైసీపీ ని గెలిపించుకుం దామన్నారు.చేగిరెడ్డిపాడు గ్రామంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి కేసినేని నాని ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపించాల్సిందిగా సర్నాల తిరుపతిరావు కోరారు.ప్రచార రథంపై వీధి వీధి కి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిం చారు.రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం మన మైలవరం ప్రజల జీవితాల తో ఆడుకుంటున్నారని,మన మైలవరం నియోజకవర్గంలో ఉన్న ప్రకృతి సంపద అంతా కూడా వీరి వ్యాపారాలు, అవసరాల కోసం దోచుకుంటున్నారని ఆరోపించారు.ఏ సమస్య వచ్చినా అందరం కలిసికట్టుగా ఉందామని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పేదలందరూ ఒకటి కావాలని పిలుపునిచ్చారు.మే 13వ తారీఖున జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

### సూపర్ 6 పథకాలు మహిళలకు వివరిస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ పుష్పవతి

**నందవరం,మే 7 (వార్తాప్రభ) :** స్థానిక నందవరం మండలంలో 30వ బుత్ మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ 6 పతకాల గురించి మహిళలకు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో కూటమి బలపరచిన అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనగేశ్వర రెడ్డిని మరియు ఎంపీ అభ్యర్థి అయిన పంచాలింగల నాగరాజును అఖండ మెజార్టీ తో గెలిపించాలని ఆమె మహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జంబు నాగరాజ్ గౌడ్, మస్తాన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు అత్యధిక స్థానాల కేటాయించిన పార్టీలకే మద్దతు

● బీసీ సదస్సు లో బీసీ నేతల ప్రకటన



**హైదరాబాద్,మే 7 (వార్తాప్రభ) :** బీసీ యువజన అధ్యక్షులు భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ బీసీ సదస్సులో ఆర్ కృష్ణయ్య జాతీయ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొని బిసి లకి జరుగుతున్న అన్యాయాలను అరికట్టి 85% ఉన్న మన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ లకు చట్టసభల్లో ఏ పార్టీ స్థానాలు కేటాయిస్తుందో ఆ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు సాధించి అధికారం చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా బీసీ సంఘాలను, బీసీ నాయకులను, బిసి అభిమానులను కోరుతూ పోరాటానికి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అన్నింటి కల్పించాలని బీసీ సదస్సు ఏకగ్రీవంగా కోరడం జరిగింది. బీసీ ఉద్యోగుల్లో ప్రమోషన్ పాలసీ చేసి, 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని సదస్సు సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేసి 34% నుండి 56 శాతానికి పెంచాలని రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరడం జరిగింది. బీసీల రిజర్వేషన్ పెంచడానికి జన గణనతో పాటు కులాల్లో ఉన్న జనాభా లెక్కలు తేల్చాలని కోరడం జరిగింది. క్రిమిలేర్ను తొలగించాలని బీసీ, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు కొనసాగించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,అధికారం కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో పోరాటం చేయక తప్పదని పిలుపునిచ్చారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాలు దౌర్జన్యాలు అరికట్టటానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీల పైన కూడా బీసీ యాక్ట్ పార్లమెంట్ లో ఆమోదించాలన్నారు. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది. హైకోర్టు, సుప్రీంకోర్టులలో కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని, న్యాయవ్యవస్థలోనే కాకుండా అన్ని ఉన్నత పదవుల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది. అత్యధిక హాస్టల్లో కల్పించి పేదలకు విద్యతో పాటు భోజనాలు కూడా ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. బీసీలకు 10 నుండి 80 లక్షలు వరకు లోన్ ఇప్పించి, అభివృద్ధి పరచాలని, బ్యాంకులు లోనివ్వడం లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగింది. ఈ సదస్సులో బీసీ నేతలు గుజ్జే కృష్ణ తో పాటు, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్ లు మాట్లాడుతూ తన ప్రసంగంలో బీసీల పార్టీ పెట్టాలని, ఆర్ కృష్ణయ్య ను ముఖ్యమంత్రి చేయాలని పార్టీ పెడితేనే అది సాధ్యమన్నారు. అన్ని బిసి కులాల సంఘాలను, అభిమానులను మరియు అందరినీ ఏకం చేసి పోరాటం చేయడమే ఏకైక మార్గమని తెలపడం జరిగింది. అన్ని పార్టీల్లో కూడా అగ్రవర్ణాల ఆదిపత్యమే చలామణిలో ఉన్నందున పార్టీల అధ్యక్షులు కూడా అగ్రవర్ణాల వారి అప్పుడు మనకు సాధ్యమే కాదన్నారు. బీసీలకు అధికారం రావాలంటే మనం పోరాడి, గెలువాలన్నారు. అడుక్కుంటే అధికారం రాదని, ఎవ్వరు కూడా మన చేతికి అధికారం ఇవ్వరని, పోరాటమే ఏకైక మార్గమని భేరి రామచందర్ యాదవ్ బీసీలకు అందరికీ పిలుపునిచ్చారు. 85% ఉన్న మన అధికారమే లక్ష్యంగా బీసీ సంఘాలు, బీసీ నాయకులు,ప్రతి ఒక్క బీసీ కార్యకర్తలు పల్లె నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, శేరిలింగంపల్లి యాదవ సంఘం అందెల సత్యనారాయణ యాదవ్, జిల్లా గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, 33 బీసీ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా సోదరిమణులు, విద్యార్థి నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓట్ ఫర్ హెూమ్



**వీరులపాడు,మే 7 (వార్తాప్రభ) :** మండలంలోని జమ్మవరం, జుజ్జూరు, అల్లూరు, దొడ్డ దేవరపాడు గ్రామాలలో ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది, ఆ ఓటు హక్కును ఇంటి వద్ద వినియోగించుకునే వెసులుబాటు మన మన రాష్ట్ర ఎన్నికల నియమావళి లో చేర్చడం జరిగింది. ఈ అవకాశాన్ని వీరులపాడు మండలంలో ప్రొసీడింగ్ అధికారుల సమక్షంలో జమ్మవరం, జుజ్జూరు తదితర గ్రామాలలో 11 మంది వినియోగించుకున్నారు. ఇంటి వద్దనే ఓటు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని పాల్గొన్న వృద్ధులు ,వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రొసీడింగ్ అధికారులుగా బాలాజీ, వెంకటనారాయణ ,ఎస్. కె. ఖాసిం లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని కొనసాగించాలి లేకుంటే ఓట్లు బహిష్కరిస్తాము



**2కృత్తివెన్ను,మే 7 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీ పరిధి 208 నెంబర్ గల పోలింగ్ బూత్ నందు ఎనిమిది వందల నలభై ఏడు ఓట్లు ఉండగా అందులో నిడమర్రు దళిత వాడకు చెందిన సుమారు 300 మంది ఓటర్లు మేము ఓట్లను వేయలేం అంటున్నారు. ఎందుకంటే గత 50 సంవత్సరాల నుంచి ఇదే దళితవాడలో తుఫాన్ బిల్డింగ్ పోలింగ్ బూత్ నందు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేవారు. 2019 ఎలక్షన్లకు ముందు ఈ తుఫాన్ బిల్డింగ్ పడిపోవడానికి సిద్ధంగా ఉండుటచే ఈ బిల్డింగ్ సౌకర్యంగా లేదని అధికారులు తెలియపరచగా ఆ గ్రామము నుండి నిడమర్రు గౌడు పాలెం నకు పోలింగ్ బూత్ తరలి వెళ్ళిపోతుందనే భయంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడకూడదని స్థానిక పెద్దలు అక్కడే ఉంటున్నటువంటి ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎన్నికల నిర్వహణ చేపట్టండి అని కోరగా అప్పటి అధికారులు గౌడ పాలెం తరలి వెళ్లకుండా ఇదే ఎస్సీ గ్రామంలో నిర్వహించడం జరిగింది. కాగా ఈ 2024లో 208 నెంబర్ గల పోలింగ్ బూత్ గౌడ పాలెం తరలివెళ్లడంతో ఇక్కడి ఓటర్లు కోపోద్రికులై మేము ఎన్నికలను బహిష్కరిస్తున్నాం మేము ఎన్నికలలో పాల్గొనలేము మా గ్రామం నుంచి తరలి వెళ్లిన పోలింగ్ బూత్ ను మా గ్రామంలోని ఏర్పాట్లు చేయండి అది జరగకపోతే మేము వేరే గ్రామం వెళ్లి ఓట్లు వేయలేం అంటున్నారు. గత 5 దశాబ్దాల కాలంగా ఇక్కడే ఉంటున్న పోలింగ్ బూత్ ను గౌడు పాలెం తరలించుకోవడంలో ప్రధాన పాత్ర పోషించినవారు ప్రస్తుత వీఆర్వో కాగిత దుర్గ మరియు ఇంతకు ముందున్న ఎమ్మార్వో రామకోటేశ్వరరావు అని వారు వాపోయారు. ఇదే విషయమై గ్రామ పెద్దలు అప్పటి ఎం ఆర్ ఓ రామకోటేశ్వరరావు కు అనేకసార్లు విన్నవించుకున్నా, మా బూత్ ను మాకు కేటాయించండని మొత్తుకున్నా కావాలనే ఈ దురాగతానికి పాల్పడ్డారని ఇక్కడ ప్రజలు అంటున్నారు. దళితులమైన మమ్ములను చిన్నచూపు చూస్తూ... మాలపల్లిలో పోలింగ్ బూత్ ఉండకూడదనే ఉద్దేశంతోనే వీఆర్వో కాగిత దుర్గ కులావివక్ష చూపిందని వాపోయారు. మేము ఓట్లు వేయడం అని తెలుసుకున్న రాజకీయ పార్టీలు రాజకీయ పార్టీ నాయకులు మాపై ఒత్తిడి తెస్తూ మమ్మల్ని భయభ్రాంతులను చేస్తున్నారు. మీరు ఓట్లు వేయకపోతే ఈ పంచాయతీలో ఏమి అడగడానికి ఉండదు. ఏ పనులు చేసుకోవడానికి ఉండదు. ఇబ్బందిపడతారని మాపై ఒత్తిడి తెస్తున్నారు. ఎలక్షన్ కమిషన్ వారికి మా గోడు ను వినిపించేందుకు మీ వంతు సహకారం అందించండి వారు కోరుతున్నారు. 300 ఓట్లను వదులుకోవటం ఏ పార్టీకి నచ్చక ఏదో ఒక రకంగా వారిని మెప్పించి పోలింగ్లో పాల్గొనడానికి ఎవరి ప్రయత్నాలు వాళ్ళు చేస్తున్నారు.ఈ 300 మంది ఓటర్లు ఒక అభ్యర్థిని తారుమారు చేయవచ్చు అనే వినికిడి కూడా నియోజకవర్గంలో ఉన్నది ఈ పెడన నియోజకవర్గం లో అసెంబ్లీ నుంచి ఎవరు గెలిచినా తక్కువ మెజారిటీ తోనే గెలుస్తారని వినికిడి. ఈ 300 ఓట్లు ఎవరికి నష్టం చేస్తాయి ఎవరి ఎవరికి లాభం చేస్తాయి అనేది పెద్ద చర్చగా మారింది.ఈ నెల 13 వరకు వేచి చూడాలి మరిఇదే విషయం పై స్థానిక ఎమ్మార్వో సుందర్ సింగ్ ను అడగగా కృత్తివెన్ను మండలానికి నేను ఛార్జ్ తీసుకునేటప్పటికే ఈ సమస్య ఉందని, రిటర్నింగ్ అధికారికి తెలియపరచి,వారిని కూడా ఆ ప్రదేశమునకు తీసుకువెళ్లి విషయాన్నంతటిని వారికి తెలియజేసినప్పటికీ సాధ్యం కాలేదని,ప్రస్తుతానికి పైవారు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం 208 నెంబరు గల బూత్ గౌడ పాలెం లోనే ఉంటుందని దాన్ని ఇక్కడికి మార్చలేమని సమయం దగ్గర పడటంతో ఈ పరిస్థితులలో ఇక్కడికి మార్పులు చేర్పులు చేయలేమని ఈ ఎలక్షన్ అయిపోయిన తర్వాత రాబోవు ఎలక్షన్లలో ఇదే గ్రామంలో బూతు ఉంటుందని అంతవరకు మీరు మాకు సహకారులుగా ఉండి ఎక్కువ శాతం పోలింగ్ అయ్యేటట్టు చూడాలని గ్రామస్తులు కోరినప్పటికీ వారు వినకపోగా మాపై నిందలు మోపడం సరైనది కాదని, దయచేసి ఓటర్లు ఓటింగ్ లో పాల్గొని ఓట్లు వేయాలని ఆయన కోరారు. కానీ నిడమర్రు దళితవాడ గ్రామస్తులు మాత్రం... దళితులనే చిన్న చూపుతో, కుల వివక్షతో, కావాలనేపోలింగ్ బూత్ ను మార్చారని అందుచే తాము తమ గ్రామంలో ఓటు వేయాలంటే తమ గ్రామంలోని బూత్ ను ఏర్పాటు చేయాలని, లేనిచో,2024 ఎలక్షన్ లో ఓటింగ్ కు గ్రామమంతా దూరంగా ఉంటుందని, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అంతా ముక్తకంఠంతో చెప్పారు.

## 11 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించాలి

● ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలను ప్రదర్శించాలి ● ఫెసిలిటేషన్ సెంటర్ లను పెంచాలి ● అంగన్వాడి, ఒప్పంద ఉద్యోగులకు ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలి ● స్టాంపు వేయని గెజిటెడ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి ● సీలు వేసిన పోస్టల్ బ్యాలెట్ లను భద్రపరిచి సీలు ఊడకుండా చూడాలి ● పోస్టల్ బ్యాలెట్ లపై గందరగోళాన్ని నివారించి, సత్వరంగా పరిష్కరించండి ● ఐక్యవేదిక చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ

**విజయవాడ,మే 7 (వార్తాప్రభ) :** వివిధ వార్త కథనాల్లో పోస్టల్ బ్యాలెట్ లపై గందరగోళం పరిస్థితి నెలకొందని వచ్చాయని, వాటిపై పరిశీలించి తొలగిన పరిష్కరించాలని ఐక్యవేదిక (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక)చైర్మన్ కె.ఆర్. సూర్యనారాయణ, కో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ బాజీ పఠాన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాగంటి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు. అమరావతి సచివాలయంలోని ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న చాలామందికి ఇప్పటికీ పోస్టల్ బ్యాలెట్ మంజూరు కాలేదన్నారు. అనంతపురం, గుంతకల్లు ,ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాప్తాడు, గుంటూరు, విశాఖపట్నం పశ్చిమ, చిత్తూరు మరియు అనేక నియోజకవర్గాలలో పరిధిలో ఫారం 12 సమర్పించినా చాలామంది పేర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటరు జాబితాలో కనిపించడం లేదని తెలిపారు. పలు జిల్లాల్లో పోలింగ్ కేంద్రంలో ఓటరుగా ధ్రువీకరించే గెజిటెడ్ అధికారి సంతకం తో పాటు స్టాప్ వేయాల్సి ఉండగా కేవలం సంతకం మాత్రమే చేస్తూ, స్టాంపు వేయకుండా ఉన్నారని శ్రీకాకుళం జిల్లాను సోదాహరించారు. స్టాంపు వేయకపోతే పోస్టల్ బ్యాలెట్లు చెల్లవని వివరించారు. పలుచోట్ల పోస్టల్ బ్యాలెట్ ల ను పెట్టి సీజ్ చేసే కవర్ల సీలు పడిపోయాయని తెలిపారు. పలుచోట్ల ఆర్టీసీ ఉద్యోగుల వివరాలు జాబితాలో కనిపించడం లేదని చెప్పారు. పలు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైందని వివరించారు. కొన్నిచోట్ల ఏ ఫెసిలిటేషన్ సెంటర్ కు వెళ్లి ఓటు వేయాలో ఉద్యోగులు ఉపాధ్యాయులకు సమాచారం లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. శిక్షణ ఒకచోట, బ్యాలెట్ మరోచోట కావడంతో ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని తెలిపారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శింపబడలేదని చెప్పారు. వీటన్నిటిని పరిగణలోకి తీసుకుని సత్వర పరిష్కారం చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఓటర్ల జాబితా ప్రదర్శించాలని కోరారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఫెసిలిటేషన్ సెంటర్లను పెంచాలని విన్నవించారు.ఫామ్ 12 సమర్పించే ఎన్నిక విధులలోని ప్రతి ఉద్యోగికి ఓటు వినియోగించుకునే విధంగా చూడాలని అభ్యర్థించారు. అంగన్వాడి, ఒప్పంద ఉద్యోగులకు ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. సంతకం మాత్రమే చేస్తూ, స్టాంపు వేయని గెజిటెడ్అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సీలు వేయబడిన పోస్టల్ బ్యాలెట్ల ను సీల్ ఊడకుండా భద్రపరచాల్సి నా అవసరం ఉందని చెప్పారు. పలుచోట్ల ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమైన దృష్ట్యా, ఫెసిలిటేషన్ సెంటర్లు తక్కువగా ఏర్పాటు జరిగిన దృష్ట్యా పోస్టల్ బ్యాలెట్ వేసే కాలాన్ని 11వ తేదీ వరకు పొడిగించాలని కోరారు.

# సామాన్యుడి పై ముగ్గురు పెత్తందార్ల ను పెట్టి నడిపిస్తున్నారు-ఎమ్మెల్యే వసంత

● ఈ సారి జగన్మోహన్ రెడ్డికి మైలవరం ప్రజానికానికి మధ్యే ఎన్నికలు ● ఎన్నికల కోసం మైలవరం లో రూ.100 కోట్లు 'సిద్ధం' చేశారు ● ఇక్కడి నాయకులపై నమ్మకం లేకే కడప, కర్నూలు నుంచి లుంగీ బ్యాచ్ ని దించారు ● కరోనా కష్ట కాలంలో కూడా నేను ప్రజలకు అండగా ఉన్నాను ● తోలుకోడు,వెదురుబీడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత







మైలవరం,మే 7 (వార్తాప్రభ) : సామాన్యుడు అంటూ అదే సామాన్యుడి పై జగన్మోహన్ రెడ్డి ముగ్గురు పెత్తందార్ల ను పెట్టి నడిపిస్తు న్నారని ఎన్డీఏ కూటమి అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.తోలుకోడు,వెదురుబీడెం గ్రామాల్లో మంగళవారం వసంత ఎన్నిక ల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం గా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ సారి జరిగే ఎన్నికలు జగన్మోహన్ రెడ్డికి మైలవరం ప్రజానికానికి మధ్యే ఎన్నికల ని అన్నారు.సామాన్యుడు అంటూనే మైలవరంలో పెత్తందారులను పెట్టారని మొదటి పెత్తందారు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రెండో పెత్తందారు కర్రా హర్ష వర్ధన్ రెడ్డి, మూడో పెత్తందారు తిరుపతి రెడ్డి అలాగే ఇబ్రహీంపట్నం కొండపల్లికి శివప్రసాద్ రెడ్డి వీరు కాకుండా కడప, కర్నూలు నుంచి లుంగీ బ్యాచ్ ని దించారనీ ఎందుకంటే వారి పార్టీలో గ్రామ, మండల పార్టీ నాయకత్వాలను నమ్మే పరిస్థితిలేకే అన్నారు.స్థానిక వైసీపీ నాయకులు కేవలం డబ్బుకోసమే మాదగ్గర ఉంటున్నారు తప్పితే ఈ నియోజకవర్గా నికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు, వైసీపీ నాయకులకు తెలుసు కాబట్టి మనం ఇచ్చే డబ్బులు తీసుకొని ఖచ్చితంగా వైసీపీ ని ఒడిస్తారన్న ఉద్దేశంతో కడప, కర్నూలు నుంచి తీసుకొచ్చిన వారితో డబ్బు పంపిణీ చేయించి ప్రజాభిప్రాయాన్ని మార్చాలని చూస్తున్నారని వసంత కృష్ణ ప్రసాద్ ఆరోపించారు.ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగించాలంటే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు.గత టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ.4100 కోట్లు ఖర్చుచేసి చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను 90శాతం పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం ఈ ఇదేళ్లలో రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేద న్నారు.చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను పూర్తి చేసినట్లయితే ఈనాడు రైతులు సాగు నీటికి ఇబ్బంది పడకుండా ఉండేవారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కేవలం కక్షపూరిత గానే ప్రాజెక్టును తొక్కిపట్టారని విమర్శించారు. ఒక శాసనసభ్యుడిగా మైలవరం నియోజకవర్గం అభివృద్ధి కి కావల్సిన నిధులకోసం జగన్మోహన్ రెడ్డి కి ఎన్నో వినతి పత్రాలు ఇచ్చానని అయినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.అయినా జగన్మోహన్ రెడ్డి లాగ నేను ప్యాలెస్ లో కూర్చోకుండా కరోనా కష్టకాలంలోనూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉన్నాన ని తెలిపారు.ఈ నెల 13 న జరుగును న్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అనే నాకు ఈవియం లో 4 వ నెంబర్ లో నోక్కి సైకిల్ గుర్తు పై మీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని) ఈవియం లో 1 వ నంబర్ పై నొక్కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ),టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంకిపాడులో జోరుగా వైసిపి ప్రచారం



కంకిపాడు,మే 7 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన కంకిపాడు లోని 15, 16 వార్డుల్లో వైసిపి మండల జెసిఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి ఆధ్వర్యంలో వైసిపి పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాచూరి చిరంజీవి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాకీ రమణ, వార్డు సభ్యులు చిట్టూరి కోటయ్య బాబు, అహ్మద్, ఇంద్రాణి, వడ్డాది లీల,ఎంపీటీసీ చిట్టూరి ప్రసాదు, వైసిపి నాయకులు బాకి రాజు, రమేష్, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం

● మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్



నందవరం,మే 7 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు లబ్ధి జరుగుతుందని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్ పేర్కొన్నారు. నందవరం మండల కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డులలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి శూన్యమని,టిడిపి ఉమ్మడి పార్టీలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,రాష్ట్రంలో రాక్షస పాలన సంహరించడానికి ప్రతి ఒక్కరు చేయి కలపాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరు జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన రెండు ఓట్లను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయ నాగేశ్వర రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి కురువ నాగరాజు లకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చిన్న రాముడు,మాజీ ఎంపిటిసి తిమ్మరాజు,ఆదిశేషు,చాకలి వెంకటేష్, నల్లంగి నాగరాజు, గొల్ల కృష్ణ, రామాంజనేయులు, తెలుగు ఈరన్న, చాకలి బసవరాజు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు లో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

● తీవ్ర ఎండలు, ఉక్కపోత నుంచి ఉపశమనం

● ద్రోణి ప్రభావంతో ఉరుములు,మెరుపు లతో కూడిన వర్షం



జి.కొండూరు,మే 7 (వార్తాప్రభ) : జి.కొండూరు మండలంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన జనానికి ఉరుములు,మెరుపులు,పెను గాలులతో కూడిన వర్షం కొంత ఉపశమనం కలిగించింది.మండలంలో ని పలు గ్రామాలలో మంగళవారం మధ్యాహ్నం తేలికపాటి వం-ష్టం పడింది. ఈ వర్ష ప్రభావంతో 45 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా పడిపోయింది.దీంతో వేడిగాలుల నుంచి చల్లని వాతావరణం ఏర్పడింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు సేదతీరారు.





## మల్కాజ్ గిరి ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలి

● బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్

● ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



మల్కాజిగిరి,మే 7 (వార్తాప్రభ) : మల్కాజిగిరి ప్రజలపై అసభ్య పదజాలంతో మాట్లాడిన ఈటల రాజేందర్ మల్కాజ్ గిరి ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీ.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఒక కార్యక్రమంలో మల్కాజ్ గురు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్గిరి ప్రజలు డబ్బులకు మద్యానికి అమ్ముడు పోతారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఈటల రాజేందర్ చెప్పిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మధ్యాహ్నం మల్కాజ్ గిరి సాయి నగర్ చౌరస్తాలో టిఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం తెలిపారు. ఈటెల రాజేందర్ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మల్కాజిగిరి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి లో తాను ఓడిపోతున్నారన్న భయంతోనే మల్కాజిగిరి ప్రజలు డబ్బుకు మరియు మద్యానికి అమ్ముడుపోతారని చెప్పడం బెడ్డారంగా ఉందన్నారు. అనంతరం ఈటల రాజేందర్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఇప్పటికైనా ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు కు క్షమాపణ చెప్పాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి నాయకులు సిద్ధిరాములు, సాదు పరమేష్ ,బైరు అనిల్, బిక్షపతి, మల్లేష్ యాదవ్, నగేష్ గౌడ్, నర్సింగ్, కిట్టు, షేక్, కన్నా, కావాలి శ్రీనివాస్, వీరేశం, శ్రీను, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు కష్టపడండి-అయిదేళ్లు మీకోసం కష్ట పడతా



విజయవాడ పశ్చిమ,మే 7 (వార్తాప్రభ) : ఎన్నికలకు సమయం నాలుగు రోజులే ఉన్నందున కూటమి శ్రేణులందరూ కష్టపడాలని, ఆ తర్వాత అయిదేళ్ళూ ప్రజల సంక్షేమం కోసం తాను కష్టపడతానని విజయ-వాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకుడు దాడి అప్పారావు నాయకత్వంలో భారీ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, భారీ ఎత్తున మైనారిటీలు-ముఖ్యంగా మహిళలు బీజేపీలో చేరారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీజేపీలో చేరడం ఆనందం కలిగించిందని, ఇదే స్ఫూర్తితో మరో నాలుగు రోజులు కష్టపడి తనకు బలం చేకూరేలా పనిచేయాలని కోరారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అయిదేళ్ళూ ప్రజా సేవకుడిగా పని చేస్తానని సుజనా హామీ ఇచ్చారు. వైద్యం, విద్య తదితరాల అవసరాలు, ప్రజలకు కావాల్సిన. మౌలిక సదుపాయాలు తాను కల్పిస్తానని సుజనా తెలిపారు. పోలింగ్ ఉదయం ఆరు గంటలకే బూత్?లకు చేరుకుని ఓటింగ్ శాతం 70 దాటేలా ఓట్లు వేయాలని కోరారు. సీనియర్ న్యాయవాది గోగుశెట్టి వేంకటేశ్వర రావు, ఎమ్మెస్ బేగ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో దాడి అప్పారావు మాట్లాడుతూ తామందరం సుజనా గెలుపు కోసం పాటుపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కన్నా రజనీ, కనిశెట్టి లక్ష్మణరావు, పైలా సోమినాయుడు, కామా దేవరాజ్, కనిశెట్ట్ లక్ష్మణరావు, గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు తదితరులు ప్రసంగించారు.

**సుజనాదే విజయం-దేవినేని ఉమా..** సుజనా చౌదరి విజయపథంలో దూసుకు వెళ్తున్నారని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. బీజేపీ ఎన్నికల కార్యాలయానికి దేవినేని ఉమా వచ్చారు. అమరావతి ఉద్యమంలో రైతులకు, కేంద్ర మంత్రిగా ఉన్న సుజనా అన్ని విధాలా ఎంతో సహకరించారని అన్నారు.పశ్చిమ నియోజక వర్గం అభివృద్ధికి సుజనా సంపూర్ణంగా సహకరిస్తారన్న నమ్మకం తమకు ఉందని ఉమా అన్నారు.

## ప్రజా వ్యతిరేక పరిపాలను సాగనంపండి - వసంత కృష్ణ ప్రసాద్



ఇబ్రహీంపట్నం,మే 7 (వార్తాప్రభ) : మూలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్.మంగళవారం సాయంత్రం జాతీయ రహదారి పక్కనే ఉన్న హరిజన వాడ నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం లో గ్రామస్తులు అత్మీయ స్వాగతం పలికారు. మహిళలు హరతులు పట్టి అశీర్వదిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా ప్రచార రథం పై నుండి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కేవలం బటన్ లు నొక్కడం తప్ప సంక్షేమం గురించి తెలియని వ్యక్తి జగన్మోహనరెడ్డి ప్రజా వ్యతిరేక పరిపాలన సాగించిన జగన్మోహనరెడ్డి కి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 13 న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న వసంత వెంకట కృష్ణ ప్రసాదు అనే నాకు ఈవియం లో 4 వ నెంబర్ లో నోక్కి సైకిల్ గుర్తు పై మీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ), అమరావతి జెఎసి నాయకులు పోతుల బాలకోటయ్య తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసునూరులో టిడిపి, జనసేన, బిజెపి ఆత్మీయ సమావేశం

● అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి, నూజివీడును అభివృద్ధి పథంలో నడుపుతానన్న టిడిపి అభ్యర్థి కోలుసు పార్థసారథి



నూజివీడు,మే 7 (వార్తాప్రభ) : ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన నందిగం ధనకోటి సూర్య ప్రకాష్ రావు ( బాబుజి ), మోటూరి సాయి వెంకటేశ్వరరావు (మాస్టారు ), నందిగం రాఘవేంద్ర రావు , నందిగం గంగాధర్ రావు , నందిగం లక్ష్మీ పెరుమాళ్ళు, పర్వతనేని సత్యనారాయణ , రెడ్డి రమేష్, కొప్పుల రమేష్ ,మోతినేని కిషోర్ మరియు 100 కుటుంబాల వారు బాబుజి నాయకత్వములో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నూజివీడును అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. సమావేశ నిర్వాహకులు బాబ్జి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సారధి విజయానికి సాయి శక్తుల కృషి అఖండ మెజారిటీ తీసుకొస్తామని, అదేవిధంగా నూజివీడు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని తెలియచేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## 33వ డివిజన్ లో కొండబాబు ప్రచారం



కాకినాడ,మే 7 (వార్తాప్రభ) : కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమడి కొండబాబు బుధవారం 33 వ డివిజన్ నందు కొత్తపేట మార్కెట్, కామేశ్వరి నగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు. కాకినాడ అభివృద్ధికి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి నరేంద్ర మోడీ చంద్రబాబు,పవన్ కళ్యాణ్, సారథ్యంలో చంద్రన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని వ్యాపారస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో పరిశీలికలు కేతా శ్రీనివాసరావు, సంగిశెట్టి అశోక్, మాజీ కార్పొరేటర్ గుజ్జు దుర్గ, డివిజన్ నాయకులు గుజ్జు లక్ష్మణరావు,అవ్వా సత్యనారాయణ, ఎస్ కె.కస్మూర్, సరగడ వెంకట రమణ, అబ్దుల్ రహీం, వెంకటరత్నం సత్తిరాజు, జీడి రత్నం,ఎండి గౌస్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలకు అందేలా చేస్తాం

● మండల నాయకులు గురురాజ్ దేశాయి



నందవరం,మే 7 (వార్తాప్రభ) : నందవరం మండల కేంద్రమైన నందవరం గ్రామంలో దేశాయి నెట్ వర్క్ అధినేత గురురాజ్ దేశాయి,కన్వీనర్ చిన్న రాముడు,ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి ఈ వైసిపి ప్రభుత్వం లో నవరత్నా లతో చేసిన మోసాల గురించి ప్రజలకు వివరించా రు.అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి సంక్షేమం మాటున అభివృద్ధి ని మరిచారని మరోపక్క నిరుద్యోగులను జాబ్ క్యాలెండర్ ఇవ్వక మోసం చేశారని ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపి పని చేసే అభ్యర్థులు బివి జయ నాగేశ్వరరెడ్డి,ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ల సైకిల్ గుర్తు కు ఓక ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో తిప్పరెడ్డి,మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,జనసేన అధ్యక్షుడు యల్లప్ప,సాదిక్,తోట పాండు,శివ,సలీం,సజీవ్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

● పోలీస్ పరిశీలకులు ప్రీతీందర్ సింగ్



ఇబ్రహీంపట్నం,మే 7 (వార్తాప్రభ) : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్ట్ లను అబ్జర్వర్ ప్రీతిందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో శాంతి భద్రతల దృష్ట్యా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈనెల 13 వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరగకుండా జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దులు జిల్లా సరిహద్దులు ఇరువైపులా వచ్చి పోయే వాహనాలను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే విడిచి పెట్టాలన్నారు. అధిక మొత్తంలో నగదు, విలువైన వస్తువులు ధ్రువీకరణ పత్రాలు లేకుండా రవాణ జరుగుతుంటే స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద రికార్డులు తనిఖీ చేశారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ పరిశీలకులు ప్రీతిందర్ సింగ్ ఆదేశించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188